A DYNAMIC FILM WEEKLY


# చిత్రాంజలి

శుక్రవారం ● 09 మే 2025

వెల: రూ.40/-






SITHARA ENTERTAINMENTS
SRIKARA STUDIOS PRESENTS
FORTUNE FOUR CINEMAS
FIRST SINGLE
AN ANIRUDH MUSICAL
HRIDAYAM LOPALA
PROMO OUT NOW
VIJAY DEVERAKONDA
కింగ్డమ్
WRITTEN & DIRECTED BY
GOWTAM TINNANURI
PRODUCED BY
NAGA VAMSI S - SAI SOUJANYA
JOMON T JOHN ISC GIRISH GANGADHARAN ISC NAVIN NOOLI AVINASH KOLLA
KRISHNA KANTH DAR GAI
30TH MAY 2025
WORLDWIDE
ADITYA MUSIC

A DYNAMIC FILM WEEKLY
చిత్రాంజలి
సంపుటి: 25 - సంచిక: 20
09 మే 2025
20 పేజీలు వెల: రూ.40/-

ఎడిటర్ & పబ్లిషర్
ఏదుల జయప్రకాష్

డిజైనర్
వాసు N.S. పంట

కార్యాలయం:
JP MEDIA
# 3, ఫిలింనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాంప్లెక్స్, ఫిలింనగర్, హైదరాబాద్- 500 096.
ఫోన్: 9959202958

E-mail:
chitranjali2@gmail.com

మెగాస్టార్ చిరంజీవి-శ్రీదేవి జంటగా నటించిన 'జగదేక వీరుడు అతిలోక సుందరి' 1990 మే9న విడుదలైన బాక్సాఫీస్ వద్ద అఖండ విజయాన్ని అందుకుంది. వైజయంతీ మూవీస్ అశ్వనీదత్ నిర్మాణంలో దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఎవర్‌గ్రీన్ క్లాసిక్.




# ఎవర్‌గ్రీన్ క్లాసిక్ జగదేక వీరుడు అతిలోక సుందరి

## మే9న గ్రాండ్‌గా 2డీ & 3డీలో రీ-రిలీజ్

మే 9వ తేదీతో ఈ సినిమా విడుదలై 35ఏళ్లు అవుతున్నాయి. ఈ సందర్భంగా ఈ సినిమాని మే 9వ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. 35 ఏళ్ల క్రితం మే 9న విడుదలై సంచలన విజయం సాధించిన ఈ చిత్రాన్ని మళ్ళీ అదే మే9న రీరిలీజ్ చేయడం విశేషం. 2డీతో పాటు, 3డీలోనూ ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం మరో హైలెట్. తెలుగు సినిమా చరిత్రలోనే ఎవర్‌గ్రీన్ క్లాసిక్, మైల్ స్టోన్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'జగదేక వీరుడు అతిలోక సుందరి. చిరు- శ్రీదేవిల నటన, రాఘవేంద్రరావు దర్శకత్వ ప్రతిభ, నిర్మాత అశ్వనీదత్ విజన్, మేస్ట్రో ఇళయరాజా సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి.

నిర్మాత అశ్వనీదత్ సినిమాపై ఉన్న ప్యాషన్‌తో అప్పటివరకూ ఎవరూ ఖర్చు చేయలేనంత భారీ బడ్జెట్‌తో తీసిన ఈ సినిమా ప్రేక్షకులు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తూ హిస్టారికల్ సక్సెస్ సాధించింది. ఇప్పుడు రీరిలీజ్ లో 2డీతో పాటు, 3డీలోనూ ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు మరోస్థాయికి చేరుకున్నాయి. జగదేక వీరుడు అతిలోక సుందరిని అప్పట్లోనే విజువల్ వండర్ గా తీశారు. త్రీడీ వెర్షన్ ఇప్పటి ఆడియన్స్ కి వెరీ న్యూ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది.



### విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ ప్రాజెక్ట్‌లో

# డైనమో విజయ్‌కుమార్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్‌తో ఇండియన్ సినిమాని మరోసారి షేక్ చేయడానికి సిద్ధంగా వున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో టబు కీలక పాత్ర పోషించనుంది. ఎక్సయిట్మెంట్‌ని మరింత పెంచుతూ, శాండల్‌వుడ్ డైనమో విజయ్‌కుమార్ ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పాత్రని పోషించడానికి ప్రాజెక్ట్‌లోకి వచ్చారు. మాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, హై-ఆక్టేన్ పెర్ఫార్మెన్స్‌లతో అదగొట్టే విజయ్‌కుమార్ బ్లాక్ బస్టర్ వీరసింహారెడ్డి తర్వాత చేస్తున్న రెండో తెలుగు సినిమా ఇది.

ఈ చిత్రంలో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్‌లో చూడబోతున్నారు ఆడియన్స్. ఈ ప్రాజెక్ట్‌తో తెలుగు సినిమాకి స్ట్రాంగ్ కంబ్యాక్ ఇస్తున్న టబు కథలో చాలా కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. ఇప్పుడు, విజయ్ కుమార్ ప్రాజెక్ట్‌లోకి రావడంతో ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది.

ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథని రాశారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం హిందీ భాషలలో విడుదల కానుంది. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభమవుతుంది.

### పహల్గం ఉగ్రదాడిలో చనిపోయిన వారికి

# ఫిలిం ఛాంబర్ ఆధ్వర్యంలో 24 క్రాఫ్ట్స్ నివాళి!

**ఇటీవల పహల్గం లో జరిగిన ఉగ్రదాడి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పాకిస్తాన్ ఉగ్రవాదులు చేత కానీ వారిలాగా అమాయకులపై విరుచుకుపడ్డారు. దీంతో దేశ వ్యాప్తంగా ఈ ఘటనపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతుంది. పాకిస్తాన్ ఉగ్రవాదులను కట్టడి చెయ్యాలంటూ దేశావ్యాప్తంగా నిరసనలు మొదలయ్యాయి. ఇప్పటికే అధికారులు ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. భారత సైనికులు రంగంలో దిగారు. ఉగ్రవాదుల వేట మొదలు పెట్టారు. ఇక పోతే కశ్మీర్ ఉగ్రదాడిలో చనిపోయిన వారికి ఫిలిం ఛాంబర్ ఆధ్వర్యంలో నివాళి జరిగింది.**



ఈ క్రమంలో **MAA మాజీ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అండ్ సీనియర్ నటుడు మురళి మోహన్‌గారు మాట్లాడుతూ..** ఈ ఉగ్రదాడి చాలా దురదృష్టకరమైన పరిణామం అన్నారు. ప్రశాంతకరమైన భారతదేశంలో ఇలాంటి దాడులు జరగడం చాలా బాధాకరం అన్నారు. ఈ దాడికి ప్రపంచం మొత్తం కూడా బాధకు గురయ్యింది అన్నారు. మన దేశంలో మంచి మంచి పర్యాటక ప్రదేశాలు వున్నా, పక్క దేశాల వారు రావడానికి ఇష్టం చూపించట్లేదు అన్నారు. దానికి కారణం మనలో మనకే తేడాలు అన్నారు. ఆ తేడాలు పక్కన పెట్టి అందరం ఒకటిగా ఉందాం అన్నారు. భారతీయులంతా ఒక్కటిగా ఐక్యమత్యంగా ఉందాం అని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను కట్టడి చెయ్యడానికి సిద్ధమైన అధికారులకు అండగా ఉందాం అని అన్నారు.

**టిఎఫ్టిసి కార్యదర్శి ప్రసన్న గారు మాట్లాడుతూ** జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులపై నిప్పులు చెరిగారు. ఉగ్రవాదులను కట్టడి చెయ్యడం కోసం ఉన్న ప్రోగ్రాంలన్ని క్యాన్సిల్ చేసుకుని ప్రధాని నరేంద్ర మోడీ గారు ఇదే పనిగా పెట్టుకుని ముందుకు సాగుతున్నందుకు ప్రసన్న గారు ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు గారికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి థాంక్స్ చెప్పారు.

**ఇక తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ** ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు విడిచిన అమాయకులకు సానుభూతి ప్రకటించారు. బాధితులకు తెలుగు చిత్ర పరిశ్రమ, తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎప్పుడు కూడా అండగా ఉంటుంది భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా అవగాహన కల్పిస్తాం అంటూ హామీ ఇచ్చారు. ఈ ఘటనని సీరియస్ గా తీసుకొని ముందుకు వెళుతున్న ప్రధాని నరేంద్ర మోడీ గారికి, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

**అలాగే MAA అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మాదల రవి గారు మాట్లాడుతూ..** ఉగ్రదాడిపై విరుచుకుపడ్డారు. చనిపోయిన 26 మంది కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు సిద్ధమైన అధికారులకు మన దేశంలో ఉన్న 140 కోట్ల జనాలు సహకరించాలని కోరారు. ఇందుకు మొత్తం తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో భరత్ భూషణ్ దామోదర్ ప్రసాద్, మురళి మోహన్, ప్రసన్న కుమార్, అనుపమ రెడ్డి మాదల రవి, వల్లభనేని అనిల్, శ్రీధర్, తుమ్మలపల్లి రామకృష్ణ, మాణిక్, ప్రకాష్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# #సింగిల్ ఈ సమ్మర్‌లో ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే సినిమా

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హెూల్సమ్ ఎంటర్‌టైనర్ చసింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ మరియు ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈరోజు ట్రైలర్‌ను లాంచ్ చేశారు.



ట్రైలర్ ఒక హ్యూమరస్ నోట్ తో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణు ఒక అమ్మాయి మనసుని గెలుచుకోవడానికి మూడు గోల్డెన్ టిప్స్ ఇస్తాడు. అమ్మాయిలు గుడ్ బాయ్స్‌ని ఇష్టపడతారని చెబుతాడు. తరువాత "బ్యాడ్ బాయ్ యాటిట్యూడ్" వస్తుంది. చివరగా, టిప్ నంబర్ త్రీ "మాస్ వాయిస్" కస్సింగ్ వర్డ్స్ , ఆల్ఫా మేల్ డామినెన్స్. శ్రీవిష్ణు పూర్వ (కేతిక శర్మ) అనే అమ్మాయిని ఇష్టపడినప్పుడు, మరొక అమ్మాయి హరిణి (ఇవానా) అతనిపై ప్రేమ చూపిస్తుంది, ఇది ట్రై యాంగిల్ లవ్‌స్టోరీకి స్టేజ్‌ని సెట్ చేస్తోంది. ట్రైలర్ హిలేరియస్ ఎంటర్ టైన్మెంట్‌ని ప్రామిస్ చేస్తోంది. కామెడీ, రొమాన్స్, లైటర్ డ్రామా బ్లెండ్‌ని అందిస్తోంది. ఈ మూవీ యూత్‌కు, ముఖ్యంగా సింగిల్స్, కుటుంబ ప్రేక్షకులకు సమానంగా నచ్చేలా చూసుకున్నాడు డైరెక్టర్ కార్తీక్ రాజు. శ్రీ విష్ణు తనను కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ అని ఎందుకు పరిగణిస్తారో మరోసారి నిరూపించాడు. అతని కామిక్ టైమింగ్ అదిరిపోయింది. కేతిక శర్మ, ఇవానా పాత్రలు ఆకట్టుకున్నాయి. వెన్నెల కిషోర్ తన అద్భుతమైన డైలాగ్ డెలివరీతో హ్యూమర్ ని ఎలివేట్ చేశాడు ఆర్. వేల్‌రాజ్ సినిమాటోగ్రఫీ చిత్రానికి రిచ్ విజువల్స్ ని అందించగా, విశాల్ చంద్రశేఖర్ సంగీతం హ్యూమర్ టోన్ పెంచుతుంది. ప్రవీణ్ కెఎల్ ఎడిటింగ్ ఎడిటర్ కాగా, చంద్రిక గొర్రెపాటి ఆర్ట్ డైరెక్టర్. గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. అన్ లిమిటెడ్ ఎంటర్ టైన్మెంట్ తో వేసవి విందును అందించేలా ట్రైలర్ హామీ ఇవ్వడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. చసింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది.

**ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. సీరియస్, ఎమోషనల్ లవ్ స్టోరీ గా తీసిన తండేల్ చాలా అద్భుతమైన విజయం సాధించింది. ఆ సినిమాకి విజయాన్ని అందించిన అందరికీ ధన్యవాదాలు. ఆ సినిమా జరుగుతున్నప్పుడే సరదాగా నవ్వుకునే ఒక కథ చేయాలని విద్యాకి చెప్పాను. అప్పుడు భాను రియాజ్ 'సింగిల్' కథని తీసుకొచ్చారు. డైరెక్టర్ కార్తీక్ గారు ఈ కథ చెప్తున్నా రెండు గంటల పాటు నేను కిందపడి పగలబడి నవ్వుతూనే ఉన్నాను. అంతా అద్భుతంగా చెప్పారు. ఈ సినిమాలో శ్రీ విష్ణు వెన్నెల కిషోర్ కనిపించినప్పుడు నవ్వులు మామూలుగా ఉండవు. ఈ సినిమా సమ్మర్ కే రిలీజ్ చేద్దామని అనుకున్నాం. ఇది సమ్మర్ కి యాప్ట్ అయ్యే సినిమా. ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా థియేటర్స్ లో ఎంజాయ్ చేసే సినిమా. మే9న అందరూ సినిమాని చాలా బాగా ఎంజాయ్ చేస్తారు. విశాల్ చంద్రశేఖర్ గారు చాలా తక్కువ సినిమాలు మ్యూజిక్ చేస్తారు. ఆయన ఈ సినిమాని ఒప్పుకొని చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాని చాలా అద్భుతంగా కనపడేలా చేసిన డిఓపి వేల రాజ్ గారికి థాంక్యూ. ట్రైలర్లు కాక్రోచ్ థియరీ వినిపించింది. దానికి ఎవరు కూడా అపార్థం చేసుకోకూడదు. అటామిక్ బాంబు పేలిన కూడా బ్రతకగలిగే రెజిలియన్స్ ఉన్న జీవి కాక్రోచ్. ఆ రెజిలియన్స్ క్వాలిటీ గురించి చెప్పడానికే అలా డైలాగ్ వాడడం జరిగింది కానీ దాన్ని అపార్థం చేసుకోకూడదని కోరుతున్నాను. భాను నందు ఈ సినిమాకి చాలా అద్భుతమైన డైలాగులు రాశారు. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. సమ్మర్ లో ఈ సినిమా ఆడియన్స్ అందరినీ చాలా కూల్ గా ఉంచుతుంది'అన్నారు.

**ప్రొడ్యూసర్ బన్నీ వాసు మాట్లాడుతూ..** ఆడియన్స్ ని నవ్వించాలనే ఉద్దేశంతో గీతా ఆర్ట్స్ లో సినిమా చేస్తే ఎప్పుడూ ఫెయిల్ అవ్వలేదు. ఈ సినిమా చాలా ఎంటర్టైన్ చేస్తుంది. మొన్న సినిమా చూశాను. ఒకటి మాత్రం గ్యారెంటీ ఈ సినిమా చూసి బయటికి వెళ్ళినప్పుడు మీ బుగ్గలు, మీ స్టమక్ మజల్స్ పెయిన్ తో బయటికి వెళ్తారు. అంతలా నవ్విస్తుంది సినిమా . నవ్వించడమే టార్గెట్ గా పెట్టుకుని తీసిన సినిమా ఇది. మే 9 హ్యాపీగా ఎంజాయ్ చేయండి. ఈ సినిమాతో గీత ఆర్ట్స్ కి ఒక కొత్త జనరేషన్ స్టార్ట్ అయింది. మీ అందరి సపోర్టు కావాలి. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్'అన్నారు


**ప్రొడ్యూసర్ విద్య మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. థాంక్యూ మామ ఫర్ ట్రస్టింగ్ మీ ఇన్ థిస్ ప్రాజెక్ట్. థాంక్యూ వాసు. ఇది చాలా ఫన్ ప్రాజెక్ట్. విష్ణుగారు, కిషోర్ కేతిక ఇవాన చాలా సపోర్ట్ చేశారు. ట్రైలర్లు కంటే థియేటర్స్ లో ఇంకా ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాకు పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు

**యాక్టర్ వెన్నెల కిషోర్ మాట్లాడుతూ..** డైరెక్టర్ కార్తీక్ రాజు గారికి థాంక్యూ. ఆయన అన్ని సినిమాల్లో నన్ను పెట్టుకుంటారు. ఆయన నెక్స్ట్ సినిమాలో కూడా రోల్ ఉందని చెప్పారు. విద్యా గారు భాను గారు రియాజ్ గారు చాలా అద్భుతంగా చూసుకున్నారు. శ్రీ విష్ణు గారికి థాంక్యూ అల్లు అరవింద్ గారిని కలవడం చాలా ఆనందంగా ఉంది. ఈ నగరానికి ఏమైంది ఆరెంజ్ లాంటి సినిమాలు కి కల్ట్ ఫాలోయింగ్ ఉంటుంది అలాంటి కల్ట్ ఫాలోయింగ్ హీరోయిన్ కేతికే శర్మ గారు. ఆమె ఫ్యాన్స్ లో నేను ఒకడిని( నవ్వుతూ ఇవానతో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. అందరికీ థాంక్యూ'అన్నారు.

**డైరెక్టర్ కార్తీక్ రాజు మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. అల్లు అరవింద్ గారితో కలిసి వర్క్ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. మా నిర్మాతలకి ధన్యవాదాలు. శ్రీ విష్ణు గారితో కలిసి పనిచేయడం ఒక ప్రౌడ్ మూమెంట్. ఈ సినిమాకు పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు

**మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ..** ఈ సినిమాల్లో పార్ట్ అవడం చాలా ఆనందంగా ఉంది. గీత ఆర్ట్స్ వెరీ ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్. వారితో అసోసియేట్ కావడం వెరీ హ్యాపీ. ఇది వెరీ లైట్ హార్టెడ్ ఫిలిం. మ్యూజిక్ కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అల్లు అరవింద్ గారికి విద్యా గారికి ధన్యవాదాలు డైరెక్టర్ కార్తీక్ రాజు గారికి థాంక్యూ.

**ప్రొడ్యూసర్ భాను మాట్లాడుతూ..** ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. సినిమా చాలా మంచి ఎంటర్టైనర్. శ్రీ విష్ణు గారి స్టైల్లో ఎక్స్ట్రార్డినరీ కామెడీ. నిప్పుకి ఉప్పు తోడు అయినట్టు వెన్నెల కిషోర్ గారు కూడా కామెడీ చాలా బాగా యాడ్ చేశారు. అందరూ థియేటర్స్ కి వచ్చి మే 9న సినిమా చూడాలని కోరుకుంటున్నాను'అన్నారు.



**హీరోయిన్ కేతిక శర్మ మాట్లాడుతూ..**
అందరికీ నమస్కారం. గీత ఆర్ట్స్ లో వర్క్ చేసే అవకాశం ఇచ్చిన అరవింద్ గారికి థాంక్యూ. విష్ణు గారు వెన్నెల కిషోర్ గారి కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుంది. ఆడియన్స్ పడి పడి నవ్వుతారు. విశాల్ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు ఈవాన కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది. మే 9న థియేటర్స్ లో కలుద్దాం'అన్నారు.

**హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ..**
అందరికీ గుడ్ ఈవెనింగ్. ఇంటిల్లపాది కడుపుబ్బ నవ్వించాలనే ప్రయత్నంతో ఈ సినిమా చేయడం జరిగింది. వెన్నెల కిషోర్ గారు కేతిక ఇవాన .. ఇలా మంచి టీమ్ అంతా జాయిన్ అయిన తర్వాత ఇరగబడి నవ్వించాలనే ఉద్దేశం కాస్త కసిగా నవ్వించాలనంతగా తోడయ్యారు. మే 9 నెల సినిమా రిలీజ్ అవుతుంది. సినిమా స్క్రీన్ ప్లే, స్టొరీ చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. తప్పకుండా థియేటర్స్ లో చూడండి. హ్యాపీగా నవ్వుకుంటారు పిచ్చిపిచ్చిగా ఎంజాయ్ చేస్తారు'అన్నారు .

**హీరోయిన్ ఇవాన మాట్లాడుతూ..**
మీ అందరినీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. మా నిర్మాతలు విద్య గారు భాను గారు రియాజ్ గారు అరవింద్ గారికి థాంక్యూ సో మచ్. ఈ సినిమా ఫన్ రైడ్. చాలా ఎంజాయ్ చేస్తూ సినిమా చేశాను. డైరెక్టర్ కార్తీక్ గారికి థాంక్యూ శ్రీ విష్ణు గారితో వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. తప్పకుండా థియేటర్లో చూసి సినిమా ని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు.

# మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్

## రన్ లో పాల్గొని తలసేమియా బాధితులకు అండగా వుంటామన్న భరోసా కల్పిద్దాం: ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ నారా భువనేశ్వరి

25 బెర్తుల కెపాసిటీతో తలసేమియా బాధితుల కోసం 25 పడకలతో తలసేమియా సెంటర్ ప్రారంభించడం చాలా ఆనందంగా వుంది. తలసేమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహిస్తున్నాం. ఇందులో పాల్గొని తలసేమియా బాధితులకు అండగా వుంటామన్న భరోసా కల్పిద్దామని పిలుపునిచ్చారు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి. ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



**ప్రెస్‌మీట్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ..** మా ఆహ్వానాన్ని మన్నించి ఈ ప్రెస్ మీట్‌కి విచ్చేసిన మీడియా వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఎస్ఎస్ తమన్‌గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఫిబ్రవరి 15న విజయవాడలో జరిగిన మ్యూజికల్ నైట్ లో తలసేమియా సెంటర్‌ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాము. ఇవాళ 25 బెర్తుల కెపాసిటీతో ఈ వ్యాధి బాధితుల కోసం 25 పడకలతో తలసేమియా సెంటర్ ప్రారంభించడం చాలా ఆనందంగా వుంది. ఈ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి నెలా రక్త మార్పిడి చేయాలి. అది జరగకపోతే ప్రాణాలకే ముప్పు. అలాగే వారు వాడే మందులు కూడా చాలా ఖర్చు అవుతుంది. మనం చేసే గొప్ప సేవ రక్తదానమే. అందరూ 4 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరుతున్నాను. ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, విపత్తు నిర్వహణ, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు చేస్తున్నాం. తలసేమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహిస్తున్నాం. ఇందులో పాల్గొని తలసేమియా బాధితులకు అండగా వుంటామన్న భరోసా కల్పిద్దాం. ఒక్క పరుగు వంద జీవితాల్లో వెలుగు నిస్తుంది. నేను వాళ్ళ కోసం ఎన్నో కిలో మీటర్లు పరిగెత్తడానికి రెడీ. మీరందరూ కూడా రెడీ అయి ఈ రన్‌లో పాల్గొనమని కోరుతున్నాను. అందరికీ కృతజ్ఞతలు'అన్నారు

**మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. మేడమ్ భువనేశ్వరి గారి డెడికేషన్‌తో మ్యూజికల్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. చంద్రబాబునాయుడుగారు, పవన్ కళ్యాణ్‌గారు, బాలకృష్ణగారు, లోకేష్‌గారు ముందు పెర్ఫామ్ చేయడం మెమరబుల్ ఎక్స్పీరియన్స్. తలసేమియా సెంటర్‌ని ప్రారంభించడం నాకు చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. చాలా హై ఇచ్చింది. నన్ను బలంగా నమ్మిన మేడం గారికి థాంక్యూ. నేనెప్పుడూ ఈ గొప్ప కార్యక్రమానికి సపోర్ట్‌గా ఉంటాను. ఒక లయన్ లేడీగా ఇన్ని అద్భుతమైన కార్యక్రమాలు ఆవిడ చేయడం నాకెంతో స్ఫూర్తినిస్తుంది. నేను ఎప్పటికీ మేడమ్ గారికి సపోర్ట్‌గా ఉంటాను. ఈ కార్యక్రమం గ్రేట్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. నా జీవితంలో ఎప్పుడు కూడా ఇంత ఆనందం రాలేదు.మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్‌లో అందరూ పాల్గొని తలసేమియా బాధితులకు సపోర్టుగా నిలవాలని కోరుకుంటున్నాను. నా జీవితాంతం కలిసేమియా బాధితులకు అండగా ఉంటాను'అన్నారు.

---



**యువసామ్రాట్ నాగ చైతన్య 'తండేల్' సంచలన విజయం తర్వాత మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. బోల్డ్ ఛాయిసెస్, డైనమిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆదరగొట్టె నాగచైతన్య, తన తొలి సూపర్ నేచురల్ థ్రిల్లర్ విరూపాక్షతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన విజనరీ దర్శకుడు కార్తీక్ దండుతో కొలబరేట్ అవుతున్నారు. వీరిద్దరూ కలిసి నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్‌ని చేయబోతున్నారు. NC24 ఈ జానర్‌ని రీడిఫైన్ చేసే సినిమాటిక్ వండర్. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర LLP (SVCC), సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై BVSN ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు, బాపినీడు సమర్పిస్తున్నారు.**

ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి తెర వెనుక వున్న రేర్ సీన్స్‌ని ప్రజెంట్ చేస్తూ NC24 – ది ఎక్స్‌కవేషన్ బిగిన్స్" ఎలక్ట్రిఫైయింగ్ స్పెషల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. సంవత్సరాల తరబడి ఆలోచనల, నెలల తరబడి ఇంటెన్స్ ప్రీ-ప్రొడక్షన్, రోజుల తరబడి కఠినమైన రిహార్సల్స్ వరకు ఈ సినిమాటిక్ వండర్ కు ప్రాణం పోసే హార్డ్‌వర్క్‌ని ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది.

నాగచైతన్య తన పాత్రకోసం ఫిజికల్‌గా, మెంటల్‌గా

## యువ సామ్రాట్ నాగ చైతన్య, కార్తీక్ దండు,
# NC24-ది ఎక్స్‌కవేషన్ బిగిన్స్
## గూస్ బంప్స్ వీడియో రిలీజ్


కంప్లీట్ ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. ఈ వీడియోలో గూస్బంప్స్ ఇచ్చే సీన్స్ వున్నాయి. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. అజనీష్ బి లోకేనాథ్ సంగీతం అందించగా, నీల్ డి కున్హా డీవోపీగా వర్క్ చేస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్, నవీన్ నూలి ఎడిటర్.

భారీ స్థాయిలో నిర్మాణం, అద్భుతమైన కథ, టాప్ టెక్నీషియన్స్, నాగ చైతన్య మాజికల్ ప్రెజెన్స్ వంటి అంశాలతో NC24 నాగ చైతన్య కెరీర్‌లో ఒక కీలకమైన మైలురాయిగానే కాదు, మైథికల్ థ్రిల్లర్ జానర్‌లో గ్రౌండ్ బ్రేకింగ్ మూవీగా నిలవబోతోంది.

సినిమా టైటిల్, మిగిలిన నటీనటుల గురించి మరిన్ని వివరాలను త్వరలో మేకర్స్ అనౌన్స్ చేస్తారు.

---

# కాంత నుంచి సముద్రఖని పవర్ ఫుల్ ఫస్ట్ లుక్



దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ మూవీ 'కాంత' అద్భుతమైన స్టార్ కాస్ట్, ఇంట్రస్టింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో సంచలనం సృష్టిస్తూనే ఉంది. లీడ్ పెయిర్ దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సేల స్టన్నింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్లను రిలీజ్ చేసిన తర్వాత మేకర్స్ ఇప్పుడు ఈ చిత్రం నుండి మరొక ముఖ్యమైన పాత్రను పరిచయం చేశారు. వెరీ ట్యాలెంటెడ్ సముద్రఖని పుట్టినరోజును పురస్కరించుకుని, టీం ఈరోజు అతని ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. అద్భుతమైన మోనోక్రోమ్ ప్యాలెట్‌లో ప్రజెంట్ చేసి ఈ పోస్టర్‌లో సముద్రఖని ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. ఈ పోస్టర్ ఇది సినిమా కాల నేపథ్యాన్ని అద్భుతంగా చూపింది. అతని ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్‌తో స్టైలింగ్, అతని పాత్ర కథనంలోపవర్ ఫుల్ గా ఉంటుందని సూచిస్తుంది.

ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్-ప్రొడక్షన్ పనులు చివరి దశలో వున్నాయి. కాంతా గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట్ వాచ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది. సినిమా విడుదల తేదీ త్వరలో అనౌన్స్ చేయనున్నారు.

**తారాగణం:** దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే

# 'ఎన్టీఆర్‌నీల్' వరల్డ్ వైడ్‌గా జూన్ 25, 2026



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ప్రస్తుతం కెజియఫ్, సలార్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన సెన్సేషనల్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్‌నీల్‌తో సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. 'ఎన్టీఆర్‌నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో కొన్నిరోజుల ముందు సినిమాను ప్రారంభించారు. అనౌన్స్‌మెంట్ నుంచి సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా మేకర్స్ భారీ బడ్జెట్‌తో అన్‌కాంప్రమైజ్డ్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రోజు రోజుకీ క్రేజీ కాంబోలో తెరకెక్కుతోన్న 'ఎన్టీఆర్ నీల్' మూవీపై అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. అభిమానులు, ప్రేక్షకులు ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రాన్ని వరల్డ్‌వైడ్‌గా జూన్ 25, 2026లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా సినిమా అందరినీ అలరించనుంది.

ఎన్టీఆర్‌నీల్ చిత్రంలో తారక్‌ను పవర్‌ఫుల్ పాత్రలో ప్రశాంత్‌నీల్ ఎలా ప్రెజంట్ చేస్తాడో చూడాలని అందరూ ఎంతో ఎగ్జయిట్‌మెంట్‌తో వెయిట్ చేస్తున్నారు. గూజ్‌బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలు, గ్రిప్పింగ్‌స్టోరీతో రానున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్, ఆడియెన్స్ ఎంతో ఆసక్తితో వెయిట్ చేస్తున్నారు. ఈ ఎగ్జయిట్‌మెంట్‌ను పెంచేలా మేకర్స్ ఓ సరైన విడుదల తేదిని ఎంచుకోవటం విశేషం.

బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించటంలో ప్రశాంత్ నీల్‌కు ఓ ప్రత్యేకమైన శైలి ఉంది. తనదైన స్టైల్లో ఎన్టీఆర్‌ను ఇప్పటి వరకు ఎవరూ వెండితెరపై చూపించని విధంగా సరికొత్త మాస్ అవతార్‌లో నీల్ ఆవిష్కరించనున్నారు. సినీ ఇండస్ట్రీలోనే ఎన్టీఆర్, నీల్ కాంబోలో వస్తోన్న ఈ చిత్రం సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందనటంలో సందేహం లేదు. ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేలా అన్‌కాంప్రమైజ్డ్‌గా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ నిర్మిస్తున్నారు.

# ప్రియదర్శి మూవీ 'ప్రేమంటే' థ్రిల్లింగ్ షెడ్యూల్ పూర్తి



ఎక్సయిటింగ్ లైనప్‌తో అలరిస్తున్న ప్రియదర్శి, రానా దగ్గుబాటి, జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు క్రేజీ కొలాబరేషన్‌లో చేస్తున్న సినిమా 'ప్రేమంటే'."థ్రిల్-యూ ప్రాప్తిరస్తు" అనేది ట్యాగ్‌లైన్. ట్యాలెంట్ యాక్టర్ ఆనంది, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ ప్రాజెక్ట్‌తో నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్‌గా డెబ్యూ చేస్తున్నారు. ప్రతిష్టాత్మక టైమ్స్ పవర్ ఉమెన్ 2024 అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన తర్వాత జాన్వి నారంగ్ ఫస్ట్ ప్రొడక్షన్ వెంచర్ ఇది.

తాజాగా ఈ చిత్రం థ్రిల్లింగ్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ప్రధాన తారాగణం పాల్గొన్న ఈ షెడ్యూల్ చాలా కీలకమైన సన్నివేశాలు చిత్రీకరించారు.

నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో, ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ LLP బ్యానర్లపై నిర్మిస్తున్నారు, స్పిరిట్ మీడియా దీనిని సమర్పిస్తోంది. ఈ చిత్రం ఎక్సయిటింగ్ సినిమా ఎక్స్‌పీరియన్స్ అందించబోతోంది.

ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. విశ్వనాథ్‌రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు, అన్వర్ అలీ ఎడిటర్.

**గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు.**



# అఖండ 2: తాండవం' జార్జియా లొకేషన్స్ బోయపాటి శ్రీను పుట్టినరోజు వేడుకలు

ఈ చిత్రం నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్ జార్జియాలో జరగనుంది. ప్రస్తుతం దర్శకుడు బోయపాటి శ్రీను అక్కడ అద్భుతమైన ప్రదేశాల కోసం రెక్కీ చేస్తున్నారు, బాలకృష్ణ, ఇతర ప్రముఖ తారాగణం సభ్యులు పాల్గొనే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. జార్జియా సీనరిక్ బ్యూటీ నేపథ్యంలో ఈ సన్నివేశాలు ప్రేక్షకులకు విజువల్ ట్రీట్‌గా ఉంటాయి. జార్జియాలో జరుగుతున్న రెక్కీల మధ్య బోయపాటి శ్రీను తన పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఇది సినిమా పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనం.

హై బడ్జెట్‌తో భారీస్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్‌గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు, సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు.

అఖండ 2 పాన్ ఇండియా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 25, 2025న థియేటర్లలోకి రానుంది.



# కింగ్‌డమ్

## చిత్రం నుండి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మొదటి గీతం

# హృదయం లోపల

## ప్రోమో విడుదలైంది

కథానాయకుడు విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, సంగీత దర్శకుడు అనిరుధ్ త్రయం చేతులు కలిపితే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ప్రోమో ఉంది. ప్రోమోలో విజయ్, భాగ్యశ్రీ బోర్సే జోడీ చూడ ముచ్చటగా ఉంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. పూర్తి గీతం మే 2వ తేదీన విడుదల కానుంది.

"వారు బ్రతకడానికి ప్రేమను నటిస్తారు, కానీ త్వరలోనే అది నిజమనిపిస్తుంది." అనే వాక్యాన్ని నిర్మాతలు జోడించారు. దానిని బట్టి చూస్తే.. ప్రధాన పాత్రలు మొదట ప్రేమలో ఉన్నట్లు నటిస్తాయి, కానీ చివరికి నిజంగానే ప్రేమలో పడిపోతాయని అర్థమవుతోంది.


విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. సినిమా పట్ల ఆసక్తిని, అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి. జోమోన్ టి. జాన్ మరియు గిరీష్ గంగాధరన్ ఛాయాగ్రహణం అత్యున్నత స్థాయిలో ఉంది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్ర ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

మే 2న విడుదల కానున్న 'హృదయం లోపల' గీతం ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రోమోలో అనిరుధ్ సంగీతం కట్టిపడేసింది. అలాగే అనిరుధ్, అనుమిత నదేశన్ తమదైన గాత్రంతో మెప్పించారు. ఈ మనోహరమైన గీతానికి కెకె సాహిత్యం అందించారు. దార్ గై తన కొరియోగ్రఫీతో ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు.

దర్శకుడు గౌతమ్ తిన్ననూరి అద్భుతమైన కథను, అంతే అద్భుతంగా తెరకెక్కిస్తూ 'కింగ్‌డమ్'తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరా స్టూడియోస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## పహాల్గాం ఉగ్రదాడి ఎంతో బాధించింది, కాశ్మీర్ షూటింగ్ జ్ఞాపకాలు షేర్ చేసుకున్న హీరోయిన్ నభా నటేష్




పహాల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి తన మనసుకు ఎంతో బాధ కలిగించిందని చెప్పింది హీరోయిన్ నభా నటేష్. ఉగ్రదాడులు హేయమైన చర్య అని దేశమంతా బాధితులకు సంఘీభావంగా ఉంటామని నభా పేర్కొంది. అందమైన పహల్గాంలో తాను షూటింగ్ చేశానని, అందమైన అహ్లాదకరమైన ప్రదేశమని నభా నటేష్ తెలిపింది. పహాల్గాంలో షూటింగ్ చేసిన జ్ఞాపకాలను ఆమె షేర్ చేసుకుంది. నభా నటేష్ స్పందిస్తూ - పహాల్గాం బ్యూటిఫుల్ ప్లేస్. అక్కడ నేను నటించిన డార్లింగ్ మూవీ షూటింగ్ చేశాం. చుట్టూ 5 కిలోమీటర్ల మేర అందమైన లొకేషన్స్ లో చిత్రీకరణ జరిపాం. భూతల స్వర్గమైన పహాల్గాంలో ఉగ్రదాడి జరపడం హేయమైన చర్య. బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఇలాంటి దాడులు జరిగాక ఫిలింమేకర్స్ పహాల్గాం వెళ్లాలంటే ఆలోచిస్తారు. స్థానిక ప్రజలు చాలా మంచివారు, మా టీమ్ కు స్నేహితులుగా మారిపోయారు. పహాల్గాం దాడి ఘటన గురించి వినగానే నాకు అక్కడ షూటింగ్ చేసిన రోజులన్నీ కళ్లముందు తిరిగాయి. అని చెప్పింది.

### స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి చేతుల మీదుగా

# ముత్తయ్య ట్రైలర్ రిలీజ్

కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మౌనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. హేమంత్ కుమార్ సిఆర్ అసోసియేట్ ప్రొడ్యూసర్ గా ఉన్నారు. మే 1వ తేదీ నుంచి 'ముత్తయ్య' సినిమా ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కు వస్తోంది.

ఈ రోజు స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ చేతుల మీదుగా 'ముత్తయ్య' సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ముత్తయ్య మూవీ ట్రైలర్ తన మనసును కదిలించిందని ఈ సందర్భంగా రాజమౌళి అభినందించారు. మూవీ టీమ్ కు ఆయన తన బెస్ట్ విశెస్ అందించారు.



"ముత్తయ్య" ట్రైలర్ ఎలా ఉందో చూస్తే – నటుడు కావాలనేది 60 ఏళ్ల ముత్తయ్య కల. తమ ఊరైన చెన్నూరుకు ఏ సినిమా షూటింగ్ వాళ్లు వచ్చినా తనకో క్యారెక్టర్ ఇమ్మని అడుగుతుంటాడు. సోషల్ మీడియా రీల్స్, షార్ట్స్ చేస్తాడు. నాటకాల్లో బాగా డైలాగ్స్ చెప్పే ముత్తయ్యకు మంచి నటన ప్రతిభ ఉంటుంది. కానీ సినిమా నటుడు కావాలంటే అంత సులువు కాదు. అతని కల నెరవేర్చుకునేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించవు. స్నేహితులు, కుటుంబ సభ్యుల నుంచి ప్రోత్సాహం అందదు. ఇలాంటి పరిస్థితులన్నీ తట్టుకుని ముత్తయ్య నటుడు కాగలిగాడా, ఏదో ఒక రోజు ఊరి ప్రజలకు తను నటించిన సినిమా పెద్ద తెరపై చూపించాలనే కలను ఎలా నెరవేర్చుకున్నాడు అనేది ట్రైలర్‌లో హార్ట్ టచింగ్ గా చూపించారు. కలను వెంటనే నెరవేర్చుకోవాలి, లేదంటే అప్పుడే చంపేసుకోవాలి, కానీ వెంట పెట్టుకుని తిరగకూడదు అంటూ ముత్తయ్య చెప్పే డైలాగ్ అతని క్యారెక్టర్ పడే మానసిక సంఘర్షణను చూపిస్తుంది.

# HIT THE THIRD CASE

## గ్రేట్ థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సినిమా

- నేచురల్ స్టార్ నాని

**నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. HIT: The 3rd Case మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నేచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.**

**హిట్ 3 కోసం దేశం అంత తిరిగారు కదా.. ఎలా ఉంది రెస్పాన్స్ ?**

బ్రహ్మాండంగా ఉంది. షూటింగ్ కోసం అలాగే ప్రమోషన్స్ కోసం దేశ మొత్తం తిరిగాం,. ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ ఉంది. ఆడియన్స్ సినిమాని చూడాలని ఫిక్స్ అయిపోయారు. సినిమా రాకముందే అలాంటి ఒక పాజిటివ్ వైబ్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**హిట్ 3 టీజర్ ట్రైలర్ లో చాలా వైలెన్స్ కనిపిస్తుంది ..ఇది ఎలాంటి సినిమా ?**

హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన రెండు సినిమాలు కూడా ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్స్. హిట్ 3 వచ్చేసరికి యాక్షన్ వైలెన్స్ కథ డిమాండ్‌ని బట్టి వచ్చింది. ఇది రెగ్యులర్ సినిమాల ఉండదు. చాలా రిలేటబుల్, స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్గానిక్‌గా కుదిరిన కొన్ని ఎలిమెంట్స్ వల్ల సినిమాలో చూస్తున్నప్పుడే విజల్ వర్తీ మూమెంట్స్ చాలా ఉంటాయి. ఈ సినిమాని వైలెన్స్ కోసం తీయలేదు. కథలో ఆర్గానిక్‌గా వైలెన్స్ ఉంది. అది సినిమా చూస్తున్నప్పుడు మీకే అర్థమవుతుంది.

**మీ సినిమాలకి ఫ్యామిలీ ఆడియన్స్ చాలా ఎక్కువగా వస్తుంటారు కదా.. ఈ సినిమా వైలెన్స్ కారణంగా ఏమైనా ఎఫెక్ట్ ఉంటుందా?**

అడ్వాన్స్ బుకింగ్స్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఇది ఒక డిఫరెంట్ జోనర్ సినిమా. టార్గెట్ ఆడియన్స్‌ని మెప్పిస్తే ఖచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ సినిమా టార్గెట్ ఆడియన్స్‌ని ఖచ్చితంగా మెప్పిస్తుంది.

**మీరు బాయ్ నెక్ట్స్ డోర్ ఇమేజ్ తో స్టార్ట్ చేసి తర్వాత నేచురల్ స్టార్ గా.. ఇప్పుడు చాలా వైలెంట్ సినిమాలు చేస్తున్నారు.. ఈ ట్రాన్స్ఫర్మేషన్ ని ఎలా చూస్తారు?**

నేను దీన్ని ట్రాన్స్ఫర్మేషన్‌గా చూడటం లేదు. ప్రతి సినిమాని ఒక కొత్త జోనర్‌లో చేయాలని ప్రయత్నం చేస్తాను. హాయ్ నాన్న, జెర్సీ, దసరా, ఇప్పుడు హిట్ 3 ఇలా డిఫరెంట్ జోనల్లో చేసిన సినిమాలే. హిట్3 వైలెన్స్ సబ్జెక్టు డిమాండ్ బట్టే ఉంటుంది. స్క్రీన్‌పై వైలెన్స్ చూస్తున్నప్పుడు అది డిస్టర్బ్ చేసేలా ఉండదు. ఆ వైలెన్స్ ఎంజాయ్ చేసేలానే ఉంటుంది. సలార్‌లో యాక్షన్ చూసినప్పుడు ఎలా ఎంజాయ్ చేశారు ఇందులో యాక్షన్ అలానే ఉంటుంది. అయితే కేసు తాలూకా ఇంటెన్సిటీ ఎక్కువ ఉంటుంది. ఒక కమర్షియల్ సినిమా వైలెన్స్ ఎలా ఉంటుందో ఇందులో కూడా అలాంటి వైలెన్సే ఉంటుంది.

**డిఓపి షాన్ వర్గీస్ గారి గురించి ?**

షాన్‌గారు అద్భుతమైన కెమెరామెన్. ఆయన విజువల్ తో ఒక స్టోరీ చెప్పాలని ప్రయత్నిస్తారు. ఆయన పెట్టే ప్రతి ఫ్రేమ్ వెనక ఒక మంచి ఉద్దేశం ఉంటుంది. ఆయన ఒక షాట్ పెడితే అది ఆడియన్స్‌ని ఏం ఫీలయ్యాలా చేస్తుందో అనే క్లారిటీతోనే పెడతారు. ఆయన విజువల్స్ ఎమోషన్‌ని ఎన్హాన్స్ చేస్తాయి. ఈ సినిమాకి వెరీ ఇంపాక్ట్ ఫుల్ కెమెరా వర్క్ ఇచ్చారు.

**మిక్కి జే మేయర్ గారిని మ్యూజిక్ కోసం తీసుకోవడానికి కారణం ఏమిటి?**

మిక్కి మంచి క్రాఫ్ట్ మ్యాన్, ఇప్పటివరకు మంచి ఫీల్ గుడ్ సినిమాలు చేశారు. ఆయన ఎప్పుడు కూడా థ్రిల్లర్ చేయలేదు. ఆయన ఒకవేళ థ్రిల్లర్ చేస్తే ఆ సౌండ్ చాలా కొత్తగా ఉంటుంది. ఆ ఉద్దేశంతో ఆయన్ని తీసుకోవడం జరిగింది. ఆయన బ్యాగ్రౌండ్ స్కోర్ ఆడియన్స్ ఒక న్యూ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

**ఈ సినిమాలో కొంత భాగం పహల్గమ్ లో షూట్ చేశామని విన్నాం**

పహల్గమ్ డిఫరెంట్ లోకేషన్స్‌లో 18 రోజులు షూట్ చేశాం. మొన్న జరిగిన ఘటన మమ్మల్ని కలిసివేసింది. అలాగే ఈ సినిమా సూట్ చేస్తున్నప్పుడే డిఓపి డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఓ వ్యక్తి అనారోగ్య కారణాల వల్ల కోల్పోవడం జరిగింది. ఆ ఘటన కూడా మమ్మల్ని చాలా బాధించింది.



**హీరోయిన్ శ్రీనిధి శెట్టి గురించి?**

ఈ సినిమాలో ప్రతి పాత్రకి ఒక పర్పస్ ఉంటుంది. శ్రీనిధి చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. ఆ క్యారెక్టర్ గురించి ఇప్పుడే ఎక్కువ విషయాలు రివిల్ చేయకూడదు. తన సొంత సినిమా అన్నట్టుగా చాలా సపోర్టివ్‌గా ప్రమోషన్స్‌లో కూడా చాలా యాక్టివ్‌గా పాల్గొంది. తనకి డియన్స్‌లో చాలా మంచి క్రేజ్ ఉంది. తను ఈ సినిమాకి చాలా ప్లస్ అయింది.

**ఇలాంటి రా అండ్ ఇంటెన్స్ క్యారెక్టర్స్ చేయడం, ఆ క్యారెక్టర్ నుంచి బయటపడటం కష్టం కదా..?**

ఏదైనా ఎక్సైట్మెంట్ ఉంటే కష్టం అనిపించదు. నేను నా వర్క్‌ని చాలా ఎంజాయ్ చేస్తాను. అందుకే నాకు ఇది కష్టం అనిపించదు.

**హిట్ 3 సినిమా మీరే చేయడానికి కారణం ఏమిటి?**

అది సబ్జెక్టు డిమాండ్. ఈ సినిమా నేనే ఎందుకు చేశాను. ఈ సినిమా నేను చేయడానికి కారణం ఏంటనేది మీరు సినిమా చూసినప్పుడు మీకే తెలుస్తుందని భావిస్తున్నాను.

**రాజమౌళిగారు హిట్ ఫ్రాంచైజ్‌లో వచ్చిన సినిమాలకి చీఫ్‌గెస్ట్‌గా రావడం ఎలా అనిపిస్తుంది?**

రాజమౌళి గారు అంటే నాకు ఒక ఫ్యామిలీ మెంబర్. ఈవెంట్‌కి మిస్ అవ్వకూడదని ఎంత బిజీలో ఉన్న ఆయన రావడం మాకు గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. మూడు సినిమాలుకి చీఫ్ గెస్ట్‌గా వచ్చారు. నెక్ట్స్ వచ్చే సినిమాకి ఆయన చీఫ్ గెస్ట్‌గా రాకపోతే ఎలా అనే టెన్షను మొదలైంది(నవ్వుతూ).

**హిట్3కి అడ్వాన్స్ బుకింగ్స్ వైల్డ్‌ఫైర్‌లాగా ఉన్నాయి.. మీరు ఎలాంటి ఓపెనింగ్స్ ఎలాంటి నంబర్స్ ఎక్స్పెక్ట్ చేస్తున్నారు?**

నెంబర్ గేమ్‌లో నేను కొంచెం వీక్. అయితే ఈ మధ్య ఆడియన్స్ థియేటర్స్‌కి రావడం లేదని తరచుగా వింటున్నాం. కానీ హిట్ 3 అడ్వాన్స్ బుకింగ్ చూస్తుంటే చాలా ఆనందంగా అనిపిస్తుంది. మనం ఎక్సయిట్ చేసే కంటెంట్ ఇస్తే ఆడియన్స్ కచ్చితంగా ఆడియన్స్ థియేటర్‌కి వస్తారని నా అభిప్రాయం.

**హిట్ 3లో ఎలాంటి ఎమోషన్ ఉంటుంది?**

ఈ సినిమాలో చాలా మంచి ఎమోషనల్ హై ఉంది. అది ఒక ప్రామిస్ రిలేటెడ్ ఎమోషన్. అది చాలా బ్యూటిఫుల్‌గా హోల్డ్ అవుతుంది. అది మీరు బిగ్ స్క్రీన్ పై చూడాల్సిందే.

**హిట్ 3తో పాటు మరికొన్ని సినిమాలు వస్తున్నాయి ఈ పోటీని ఎలా చూస్తారు?**

అన్ని సినిమాలు బాగా ఆడితేనే మన సినిమా ఇంకా బాగా ఆడుతుంది. సినిమాలో ఉన్న అందరం అన్ని సినిమాలు అద్భుతంగా ఆడాలని కోరుకోవాలి. అన్ని సినిమాలు వాడితే అందరి బిజినెస్‌లు పైకి వెళ్తాయి. ఓవరాల్‌గా ఇండస్ట్రీ అద్భుతంగా ఉంటుంది.

**మీ నుంచి సినిమా వస్తుందంటే కచ్చితంగా హిట్ అవుతుందనే నమ్మకం ఆడియన్స్ లో కలిగింది. అలాంటి నమ్మకాన్ని తెచ్చుకున్నందుకు ఎలా ఫీలవుతున్నారు ?**

నా పనిని నేను నిజాయితీగా చేసుకుంటూ వెళ్లడం వల్ల ప్రేక్షకుల్లో నమ్మకం కలిగింది. నన్ను ఆడియన్స్‌ని సపరేట్ చేయను. నేను ప్రేక్షకుల్లో ఒకడినే అనే నమ్మకంతోనే సినిమాలు చేసుకుంటూ వెళుతన్నాను.

**హిట్‌లో వచ్చిన రెండు సినిమాలకి.. దీనికి ఎలాంటి తేడా ఉంటుంది ?**

గత రెండు సినిమాలకి ఈ సినిమానికి స్పష్టమైన తేడా ఉంది. అది ట్రైలర్ టీజర్ లోనే చెప్పేసాం. ఈ సినిమా వరల్డ్ వేరు. ఇది మంచి థియేటర్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమా అందుకే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ఈ రేంజ్‌లో ఉంటున్నాయని అనుకుంటున్నాను.

**డైరెక్టర్ శైలేష్ కొలను గురించి?**


శైలేష్ ఇలాంటి ఇంటెన్స్ యాక్షన్ సినిమాలు తీస్తున్నాడు కానీ తను చాలా సెన్సాఫ్ హ్యూమర్ ఉన్న మనిషి. మాటల్లోనే జోకులు పేలిపోతుంటాయి. తనకి ఒక మంచి కామెడీ స్క్రిప్ట్ రాయమని చెప్తుంటాను. తను కామెడీ రాస్తే చాలా బ్రహ్మాండంగా వుంటుంది.

**పారడైజ్ లో వైలెన్స్ హిట్ 3కి మించి ఉంటుందా?**

ఈ రెండు దేనికవే ప్రత్యేకమైన సినిమాలు. పారడైజ్ ఒక ఎపిక్ స్కేల్ లో ఉంటుంది. హిట్ 3 ఒక ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్.

**చిరంజీవి గారి అభిమాని అయిన మీరు ఆయనతో సినిమా నిర్మించడం ఎలా అనిపిస్తుంది?**

అది నాకు ఇంకా డైజెస్ట్ కావడం లేదు. (నవ్వుతూ) ఇదొక ప్రౌడ్ మూమెంట్.


SRI LAKSHMI
VENKATESWARA CINEMAS
TEASER
OUT NOW
KJQ
KING JACKIE QUEEN
PRODUCED BY SUDHAKAR CHERUKURI
WRITTEN & DIRECTED BY KK
NAGESH BANELL
POORNACHANDRA TEJASWI
SHRAVAN KATIKANENI
SRIKANTH RAMISETTY
SEKHAR YALAMANCHILI
VAMSI SEKHAR
SAUMIT DESHMUKH




**ప్రీరిలీజ్ ఈవెంట్ లో దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి మాట్లాడుతూ..**
అందరికీ నమస్కారం. నాని చాలా బాగా మాట్లాడి చాలా ఎమోషనల్ చేసేసాడు. థాంక్యూ నాని. ఇండస్ట్రీలో మేమంతా ప్రశాంతిని హిట్ మిషన్ అని పిలుస్తుంటాము. తను 100% సక్సెస్ఫుల్ సినిమాలు తీసిన ప్రొడ్యూసర్. ఐదో సినిమాగా వస్తున్న హిట్ 3 మే 1 నా కంటిన్యూస్ అదే సక్సెస్ ట్రాక్ లోకి వెళ్తుందని నాకు గట్టి నమ్మకం. మొన్న హిట్ త్రీ ఇంటర్వ్యూ చూస్తున్నాను. సినిమాకి సంబంధించి ఏదైనా విషయం బయటికి లీక్ అయినప్పుడు చాలా కోపం వస్తుంది. కానీ శైలేస్ చాలా కూల్ గా సెటిల్ గా మాట్లాడిన విధానం నాకు చాలా ఆకట్టుకుంది. తనపై గౌరవం ఏర్పడింది. చాలామంది ఫ్రాంచైజీలు క్రియేట్ చేస్తారు. కానీ అవి ఎంతకాలం ఉంటాయో తెలియదు. కానీ శైలేష్ హిట్ ఫస్ట్ కేసు అని క్రియేట్ చేసిన వెంటనే తర్వాత సెకండ్ కేస్ థర్డ్ కేస్ అనంతంగా ఉంటాయి కదా ఆటోమేటిక్గా థాట్ వస్తుంది. తనకున్న ఆలోచనలు ఏడే కావచ్చు. కానీ హిట్ ఫ్రాంచేజీ అంతకంటే ఎక్కువగా కొనసాగుతుందని నమ్ముతున్నాను. నాని ఏ సినిమా చేసిన హిట్ అని తెలుస్తుంది. తన్నుంచి ఇంకా ఎక్కువ ఎక్స్పెక్ట్ చేస్తున్నా. నాని నేను ఎక్స్పెక్ట్ చేసిందని కంటే చాలా ముందుకు వెళ్లిపోయాడు. అయితే ఆశ తీరదు. నాని ఇంకా ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా టీజర్ ట్రైలర్ సాంగ్స్ అన్నీ కూడా ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుందని వైబ్ ని క్రియేట్ చేస్తున్నాయి. మే1 ఓన్లీ ఇన్ థియేటర్స్. ఆప్ కీ బార్ అర్జున్ సర్కార్. థాంక్యూ వెరీ మచ్'అన్నారు.

# హిట్ 3 ఖచ్చితంగా బిగ్ సక్సెస్ అవుతుందని నాకు గట్టి నమ్మకం

## -ప్రీరిలీజ్ ఈవెంట్‌లో దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి

**నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ HIT: 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. HIT: 3rd కేస్ మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి చీఫ్‌గెస్ట్‌గా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది.**

**నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ..**
అందరికీ నమస్కారం. మీ అందరి ఎనర్జీ మాకు చాలా జోష్ ని ఇచ్చింది. రాజమౌళి గారితో నాకు ఒక సెంటిమెంట్ ఉండేది. మేము ప్రతి కొత్త సినిమాని ప్రసాద్ ఐమాక్స్ లో చూసేవాళ్ళం. సినిమా రిజల్ట్, సినిమా ఎలా ఉందని ఆయన అడిగే తెలుసుకునేవాడిని, కానీ ఇప్పుడు అటువైపు వెళ్ళటం లేదు. మే1న ఆయనకి ఏ పనులు ఉన్నా సరే.. ఒకవేళ ఆయనకి ట్రావెల్ ఉంటే ఆయన పాస్ పోర్ట్ నేను లాగేసుకుంటా (నవ్వుతూ) మీరు సినిమా చూసి మళ్లీ ఆ ఎనర్జీ ఇవ్వాలని కోరుకుంటున్నాను. తప్పకుండా ఈ సినిమాని ఆయన ఎంజాయ్ చేస్తారని నమ్మకం నాకుంది. రాజమౌళి గారికి నేను కూడా ఒక ఫ్యామిలీ మెంబర్ అని ఫీల్ అయినట్టుగా చేసిన ఆయన ఫ్యామిలీ అందరికీ థాంక్యు. సినిమా డిక్షనరీ లోకి వెళ్లిపోయిన ఒక పేరు ఎస్ఎస్ రాజమౌళి. సినిమాల్లో ఏదైనా ఒక రిఫరెన్స్ పాయింట్ మాట్లాడుకున్నప్పుడు రాజమౌళి గారి సీన్ లా ఉండాలి అని మాట్లాడుకుంటాం. అలాంటి ఒక సీక్వెన్స్ హిట్ 3 లో వుంది. విశ్వక్సేన్స్ శేష్ హిట్ వెర్స్ కి పిల్లర్స్. వాళ్లు బిల్డ్ చేసినది నెక్స్ట్ లెవెల్ కి తీసుకువెళ్తున్నాం. ఈ ఫంక్షన్ కి వాళ్ళు కూడా రావడం ఒక ఫ్యామిలీ ఫంక్షన్ అన్న ఫీలింగ్ ఇచ్చింది.శైలేష్ స్ట్రెంత్ నాకు తెలుసు. తనలో ఉన్న స్ట్రెంత్ ని తను ఇంకా పూర్తిగా ఎక్స్ప్లోర్ చేశాడని నేను అనుకోవట్లేదు. తన స్ట్రెంత్ తాలూక ట్రైలర్ ని మే1న చూడబోతున్నారు. సానుగారు నా ఫేవరెట్ డిఓపి. క్వాలిటీ అవుట్ పుట్ ఇచ్చారు. మా టీమ్ అందరికీ స్పెషల్ థాంక్స్.మిక్కీ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు . శ్రీనిధి మృదుల క్యారెక్టర్ ని అద్భుతంగా చేసింది. ప్రమోషన్స్ ని కూడా తన సొంత సినిమా లాగా చేసింది . మిగతా టీంలో ఇప్పుడే థాంక్స్ చెప్పలేని పేర్లు కొన్ని ఉన్నాయి. రిలీజ్ తర్వాత వాళ్ల గురించి చెప్తాను. సినిమా బాగుండాలి మన అందరి లైఫ్ లో ఒక ఎంటర్టైన్మెంట్ ఉండాలి. మే1న మనం సినిమాని సెలెబ్రేట్ చేసుకోబోతున్నాం. సినిమా మీద ఉన్న ప్రేమని మరొకసారి చూపించబోతున్నాం. సినిమా మీద ఉన్న ప్రేమని ఇంకొక్కసారి గట్టిగా దేశం మొత్తం వినిపించేలాగా చూపిద్దాం. ఒక ఒక కమర్షియల్ మాస్, థ్రిల్లర్ ఫిలిం కలిస్తే ఎలా ఉంటుందో హిట్3 లో చూస్తారు. అది చాలా రేర్ కాంబినేషన్. ఈరోజు పొద్దున్న దర్శనం జరిగింది. ఐదు నిమిషాలు దేవుడు ముందు నిలబడ్డాను. ఈరోజు మధ్యాహ్నం క్యూబ్ లో సినిమా చూశాను. మే ఫస్ట్ కి మీ అందరికీ ఒక అమేజింగ్ ఎక్స్పీరియన్స్.. మీ నాని మీకు ప్రామిస్ చేస్తున్నాడు. నా వెనక రాజమౌళి గారు ఉన్నారు. నా ముందు మీరు ఉన్నారు. మీరంతా చూపిస్తున్న ప్రేమ ఉంది. కడుపులో ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ప్రసాదం ఉంది. కళ్యాణ్ గారు స్టైల్ లో చెప్పాలంటే మనల్ని ఎవడ్రా ఆపేది. బ్లాక్ బస్టర్ కొడుతున్నాం. మా టీమ్ అందరికీ థాంక్యూ సో మచ్. మే1న వస్తున్న సినిమాలు అన్నీ విజయం సాధించాలి. మనందరం థియేటర్స్ లో కలిసి చాలా ఎంజాయ్ చేయాలి. థాంక్యూ సో మచ్'అన్నారు

**హీరో అడివి శేషు మాట్లాడుతూ..** ఫ్యామిలీ ఫంక్షన్ కి వచ్చినట్లుగా ఉంది. నాని బ్రో గూడచారి ట్రైలర్ లాంచ్ చేశారు. అప్పుడే సినిమా చేస్తానని అన్నారు. ఆయన నన్ను ఒక బ్రదర్ లాగా సపోర్ట్ చేశారు. నాని వలనే రెండు ఫ్రాంచైజీలున్న హీరోని అయ్యాను. హిట్ త్రీ లాస్ట్ 30 మినిట్స్ చూసాను. మామూలుగా ఉండదు. క్రేజీగా ఉంది తెలియని సర్ప్రైజ్‌లో చాలా ఉన్నాయి. రాజమౌళిగారు నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను హిట్ 3 బూకింగ్స్ చూస్తుంటే అది అర్థమవుతుంది. సినిమాకి అద్భుతమైన ఓపెనింగ్ కాబోతున్నాయి. మే ఫస్ట్ కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నాను'అన్నారు

**హీరో విశ్వక్సేన్ మాట్లాడుతూ..** అందరికీ నమస్తే. హిట్ నాది, శేష్ ది, నాని అన్నది, హిట్ మాది, మన అందరిదీ. ఇదే స్టేజ్ మీద నాని అన్న పలక్‌నామ దాస్ ఫంక్షన్‌కి వచ్చినప్పుడు నేను హీరోగా హిట్ అనౌన్స్ చేశారు. ఇదే వేదిక మీద హిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి రాజమౌళిగారు చీఫ్‌గెస్ట్‌గా వచ్చారు. రాజమౌళి గారి సపోర్టుకి థాంక్యూ సో మచ్. హిట్ నుంచి మరెన్నో సినిమాలు వస్తాయి. నాని అన్న యాక్టర్‌గా హ్యాట్రిక్ కొట్టారు నిర్మాతగా హ్యాట్రి కొట్టారు. నిర్మాతగా యాక్టర్‌గా దీంతో సెకండ్ హ్యాట్రిక్ స్టార్ట్ కాబోతుంది. హిట్టు నా మనసుకి చాలా దగ్గరైన సినిమా నా కెరీర్ గ్రోత్ లో చాలా క్రూషియల్ ఫిల్మ్. హిట్ 3 వెరీ బిగ్ బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్'అన్నారు.



**డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ..**
అందరికీ నమస్కారం. ముందుగా పెహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను .అలాగే ఈ సినిమా షూటింగ్ సమయంలో డీవోపీ డిపార్ట్మెంట్ వర్క్ చేసిన కృష్ణ అనారోగ్యంతో చనిపోయారు. ఆయనకు సంతాపం తెలిజేస్తున్నాను. నా విజన్ ని నమ్మి ఈ సినిమాలో పార్ట్ అయిన నటీనటులకు సాంకేతిక నిపుణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఆర్ డైరెక్టర్ నాగేంద్ర గారు వండర్ఫుల్ వరల్డ్ క్రియేట్ చేశారు. షాను గారు ఫెంటాస్టిక్ విజువల్స్ ఇచ్చారు. మిక్కి జే మేయర్ బ్రిలియంట్ బిజిఎం, మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో పార్ట్ అయినా శ్రీనిధి శెట్టి థాంక్యూ. నాని గారు అంటే నాకు చాలా ఇష్టం. సినిమా మీద ఆయనకున్న పాషన్ అద్భుతం. ఈ సినిమా షూటింగ్ లో ఫైర్ నాని గారి హెయిర్ కి అంటుకుంది. వెంటనే యూనిట్ వెళ్లి ఆపింది. ఇంకా షూటింగ్ ఉండదనుకున్నాను. ఆయన నెక్స్ట్ షాట్ కి రెడీ అయిపోయారు. అదే రోజు షూటింగ్లో ఆయన తలకి గాయం అయింది. బ్లడ్ క్లాట్ అయిన తర్వాత మిగిలిన సీన్స్ అన్ని ఫినిష్ చేసి హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుని మళ్ళీ షూటింగ్ కి వచ్చేసారు. సినిమా మీద ఆయనకున్న మ్యాడ్ పేషన్ వండర్ ఫుల్. నాని గారు పక్కన ఉంటే చాలా ఇన్స్పైరింగ్ గా ఉంటుంది. నన్ను ఇంత బలంగా నమ్మిన నాని గారికి థాంక్యూ. మే ఒకటి నా సినిమా రిలీజ్ అవుతుంది. ఇది చాలా హానెస్ట్ ఫిలిం. వైలెంట్ గా ఉంటుంది. సినిమాని థియేటర్స్ లో ఎంజాయ్ చేయండి'అన్నారు.



**హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ..**
తెలుగులో ఇది నా ఫస్ట్ సినిమా. చాలా ఎక్సైటెడ్ గా ఉన్నాను. నాని గారికి థాంక్యూ. డైరెక్టర్ శైలేష్ చాలా సపోర్ట్ చేశారు. తెలుగులో డబ్బింగ్ చెప్పడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ గారు ప్రతి విషయంలో చాలా కేర్ తీసుకున్నారు. నేను కాలేజ్ డేస్ లో నాని గారు సినిమాలన్నీ చూశాను. ఆయనతో వర్క్ చేయాలని ఉండేది. ఈ సినిమా ద్వారా అవకాశం రావడం చాలా ఆనందంగా వుంది. నాని గారు ప్రతిరోజు తనని రీఇన్వెంట్ చేసుకుంటారు. ఆయనతో కలిసి నటించడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. ఈ సినిమాల్లో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాజమౌళి గారిని కలవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. కేజీఎఫ్ ఆడియో ఫంక్షన్ కి రాజమౌళి గారు చీఫ్ గెస్ట్ గా వచ్చారు. మళ్లీ ఇప్పుడు హిట్ 3 రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కూడా కేజిఎఫ్ లా అద్భుతమైన విజయం సాధిస్తుందని నమ్మకం ఉంది. అందరూ థియేటర్స్ కి వచ్చి ఎంజాయ్ చేయండి'అన్నారు.

---

**నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ HIT: 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. HIT: The 3rd Case మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీనిధి శెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.**



# హిట్3లో ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ చేశాను

## - హీరోయిన్ శ్రీనిధి శెట్టి

**ఈ సినిమాలో మీ క్యారెక్టరైజేషన్ ఎలా ఉండబోతుంది?**
ఇందులో మృదుల అనే పాత్రలో కనిపిస్తాను. అర్జున్ సర్కార్ క్యారెక్టర్ ఎలా ఉంటుందో మీరు టీజర్ ట్రైలర్ లో ఆల్రెడీ చూశారు. ఇంటెన్స్ వైలెన్స్ తో కూడిన క్యారెక్టర్ అది. వైలెన్స్ తో పాటు ఆ క్యారెక్టర్ లో చాలా యాంగిల్స్ ఉంటాయి. అర్జున్ సర్కార్ కి డిఫరెంట్ గా ఉండే క్యారెక్టర్ మృదుల. అర్జున్ సర్కార్ మృదుల మాట తప్పితే ఇంకెవరి మాట కేర్ చేయరు. మృదుల ఇండిపెండెంట్ క్యారెక్టర్. ఆ క్యారెక్టర్ లో కొన్ని లేయర్స్ ఉన్నాయి. చాలా ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ అది. మీరు సినిమా చూస్తున్నప్పుడే పూర్తిగా తెలుసుకోవాలి.

**ఈ కథలో మీ పాత్రకు ఎలాంటి ప్రాధాన్యత ఉంటుంది?**
నిజానికి ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్స్ లో హీరోయిన్ పాత్రకు అంత ప్రాధాన్యత ఉండదు. కానీ డైరెక్టర్ శైలేష్ కొలను బ్రిలియంట్ రైటర్. మీరు హిట్, హిట్ 2 సినిమాలు గమనిస్తే ఒక్కొక్క సినిమాకి హీరోయిన్ క్యారెక్టర్జేషన్లో చాలా ఇంపార్టెన్స్ పెరిగి ఉంటుంది. కథలో హీరోయిన్ క్యారెక్టర్ కూడా బ్లెండ్ అయి ఉంటుంది. హిట్ 3 లో కూడా హీరోయిన్ క్యారెక్టర్ ని ఇంకా బెటర్ చేశారు. కథలో చాలా మంచి కనెక్షన్ ఉంటుంది. కథలో ఎంత ఇంపార్టెంట్ ఉందో సినిమా చూస్తున్నప్పుడు మీకే తెలుస్తుంది

**నాని గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
నాని గారి సినిమాలన్నీ చూశాను. నేచురల్ పెర్ఫార్మర్. ఆయన చాలా గ్రౌండెడ్ గా ఉంటారు. ఆయనతో వర్క్ చేయడం వెరీ వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. చాలా కంఫర్ట్ ఇచ్చారు. అలాంటి కంఫర్ట్ జోన్ ఇస్తే పెర్ఫార్మన్స్ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది.

**ఈ సినిమాకి మీరే డబ్బింగ్ చెప్పారని విన్నాం?**
అవును. చాలా ఇష్టంగా నా పాత్రకు నేనే డబ్బింగ్ చెప్పాను. ఆల్రెడీ నా క్యారెక్టర్ కోసం ఒక డబ్బింగ్ ఆర్టిస్ట్ తో డబ్బింగ్ చెప్పించారు. అయితే డైరెక్టర్ గారిని నేను రిక్వెస్ట్ చేశాను. నా పాత్రకు నేనే డబ్బింగ్ చేస్తానని అడిగాను. డబ్బింగ్ చెప్పాను. నా వాయిస్ డైరెక్టర్ గారికి నచ్చింది. నేను చేసిన ఫస్ట్ తెలుగు సినిమాకి నా వాయిస్ ఉండడం చాలా ఆనందంగా అనిపించింది. ఓ కన్నడ అమ్మాయిలా కాకుండా తెలుగు అమ్మాయిలానే డబ్బింగ్ చెప్పాను.

**ఇది మీరు తెలుగులో చేస్తున్న మొదటి సినిమా. తొలి సినిమాకి ఏ సర్టిఫికెట్ రావడం ఎలా అనిపిస్తుంది?**
నేను కథవిన్నప్పుడే చాలా వైలెన్స్ యాక్షన్ ఉందనిపించింది. నిజానికి ఈ స్టోరీ కి అలాంటి వైలెన్స్ యాక్షన్ కావాలి. ఈ సినిమా జోనర్ అటువంటిది. కేజీఎఫ్ లో కూడా వైలెన్స్ ఉంది. అయితే అది డిఫరెంట్ వరల్డ్. హిట్ 3 డిఫరెంట్ వరల్డ్. నేను దాదాపుగా వైలెన్స్ ఉన్న సినిమాలే చేశాను. కే జి ఎఫ్ డైలాగ్ లో చెప్పినట్టు 'వైలెన్స్ ఐ డోంట్ లైక్, బట్ వైలెన్స్ లైక్స్ మీ (నవ్వుతూ)



**డైరెక్టర్ శిలేష్ కొలను గురించి ?**
నాకు ఇలాంటి ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ యాక్షన్ డ్రామా చేయడం నాకు ఫస్ట్ టైం. డైరెక్టర్ గారు చాలా సపోర్ట్ చేశారు. ప్రతిదీ వివరంగా ఎక్స్ప్లెయిన్ చేసేవారు. నాకు అన్ని నేర్పించారు. ఆయన చాలా మంచి ప్లానింగ్ తో షూట్ చేస్తారు. ఆయన భవిష్యత్తులో అద్భుతమైన సినిమాలు చేసి మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను.

**మిక్కీ జే మేయర్ మ్యూజిక్ గురించి ?**
మిక్కీ జే మేయర్‌గారు అద్భుతమైన మ్యూజిక్ చేశారు. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది. ఫస్ట్ సాంగ్ ప్రేమ వెల్లువ చాలా అద్భుతమైన హిట్ అయింది.

**కేజిఎఫ్3లో మీరు కనిపిస్తారా?**
కేజిఎఫ్3లో నేను ఉన్నానా లేదా అనేది వెయిట్ అండ్ వాచ్.

**మీరు రామాయణంలో సీత క్యారెక్టర్ ని రిజెక్ట్ చేశారని విన్నాం?**
నిజానికి ఈ విషయంలో మీకు వివరణ ఇవ్వాలి. మీడియాలో దీనిపై మిస్ కమ్యూనికేషన్ ఉంది. నేను సీత క్యారెక్టర్ కోసం ఆడిషన్ ఇచ్చాను. అదొక్కటే నిజం. ఆ తర్వాత వాళ్ళు నుంచి నాకు ఎలాంటి కాల్ రాలేదు. అసలు అలాంటి క్యారెక్టర్‌ని రిజెక్ట్ చేసే అంత పెద్ద యాక్టర్ని నేను కాదు. నేను ఆడిషన్ ఇచ్చిన మాట మాత్రమే వాస్తవం. ఫైనల్ కాల్ ఆ ఫిలిం మేకర్సే తీసుకున్నారు. ఆ పాత్రకు ఫైనల్‌గా సాయిపల్లవిని ఎంపిక చేశారని మీడియా ద్వారానే తెలుసుకున్నాను.

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**
తెలుసు కదా షూటింగ్ జరుగుతుంది.

నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న 'చౌర్య పాఠం' మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ ట్రైలర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్అయ్యాయి. సమ్మర్ లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా 'చౌర్య పాఠం' రాబోతోంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత త్రినాధరావు నక్కిన విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమాని నిర్మించడానికి ఈ కథలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు ఏమిటి?**
కార్తిక్ ఘట్టమనేని ఫాదర్ డిపార్ట్మెంట్‌లో వర్క్ చేశారు. ఆయన సర్వీస్‌లో ఉన్నప్పుడు ఓ చిలిపి దొంగతనం కేసు జరిగింది. ఆ సంఘటన గురించి కార్తిక్ చెప్పినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఇది సినిమాగా చేయమని కార్తిక్‌ని అడిగాను. తను సరే అన్నాడు. అలా ఈ సినిమా చేయడం జరిగింది. ఆ కేసుని యధావిధిగా తీసుకోలేదు. దాన్ని స్పూర్తిగా తీసుకొని పూర్తి సినిమాటిక్‌గా చేయడం జరిగింది.

**హైస్ట్ సినిమాలకి బడ్జెట్ ఎక్కువ అవుతుంది కదా.. ?**
అవును. మామూలు సినిమాలు కంటే హైస్ట్ సినిమాలు తీయడం ఖర్చుతో కూడుకున్న పని. మేము అనుకున్నదాని కంటే ఒక పదిశాతం బడ్జెట్ పెరిగింది. కంపెనీ నుంచి వస్తున్న తొలి సినిమా. ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా మంచి క్వాలిటీతో తీశాం. అందులోనూ కార్తిక్ లాంటి డీవోపీ వున్నప్పుడు టెక్నికల్‌గా చాలా యాడ్ ఆన్స్ వుంటాయి. సినిమా అవుట్ పుట్ ఎక్సలెంట్ క్వాలిటీతో వచ్చింది.

**హీరో ఇంద్ర రామ్ గురించి ?**
ఇంద్ర రామ్ కొత్త అబ్బాయి. మొదట్లో నేను కాస్త భయపడ్డాను. వర్క్ షాప్ చేశాం. సెట్స్ పైకి వెళ్ళిన తర్వాత కూడా చిన్న భయం ఉండింది. అయితే రెండు రోజుల తర్వాత క్యారెక్టర్ పట్టేశాడు. అద్భుతంగా చేశాడు. తనే కాదు ఇందులో ప్రతి ఒక్కరూ చాలా చక్కగా పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఇందులో క్యారెక్టర్స్ తప్పా ఆర్టిస్టులు కనిపించరు. అంత సహజంగా పాత్రల్లో ఒదిగిపోయారు.



# 'చౌర్య పాఠం'ని థియేటర్స్‌లో చూడండి

## - ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన

**డైరెక్టర్ నిఖిల్ గురించి?**
నిఖిల్‌ని కార్తికేయ షూటింగ్‌లో చూశాను. చాలా యాక్టివ్‌గా వర్క్ చేస్తాడు. ఈ సినిమాకి డైరెక్టర్ ఎవరు అనుకున్న సమయంలో కార్తిక్.. నిఖిల్ పేరు చెప్పాడు. ఈ సినిమాకి విజువల్ సెన్స్ వున్న డైరెక్టర్ కావాలి. నిఖిల్‌కి ఆ ఇమాజినేషన్ వుంది. నేను ఎలా అనుకున్నానో అలా సినిమాని తీర్చిదిద్దాడు. సినిమాని హెల్తీగా ఫినిష్ చేశాం. సినిమా చాలా మెచ్యూర్డ్‌గా వుంటుంది. కాన్సెప్ట్ అందరినీ అలరిస్తుంది.

**నిర్మాణంలోకి రావడానికి కారణం?**
కొత్తవాళ్ళకి ఒక ఫ్లాట్ ఫామ్ క్రియేట్ చేయడం నా డ్రీం. అది ఎప్పటినుంచో ఉంది. ఒక జనరేషన్ కి ఒక వేదిక ఇచ్చినట్లుగా వుంటుంది. నాకు సంపాదన మీద దృష్టి లేదు. కొత్త వారికి అవకాశం కల్పించాలనే మంచి ఉద్దేశంతోనే నిర్మాణంలోకి రావడం జరిగింది.

**చౌర్యపాఠంలో దొంగలకి గుణపాఠం వుంటుందా?**
దొంగలకి కాదు కానీ దొంగతనం చేయాలనుకునే వారికి ఓ పాఠం వుంటుంది(నవ్వుతూ)

**రాజీవ్ కనకాల క్యారెక్టర్ గురించి ?**
తనది మంచి క్యారెక్టర్. నిఖిల్ చాలా కొత్తగా డిజైన్ చేసుకున్నాడు. అలాగే సలీం ఫేకు క్యారెక్టర్ కూడా అలరిస్తుంది.

**మ్యూజిక్ గురించి?**
ఈ సినిమాని కొంతమంది నిర్మాతలు దర్శకులు డిస్ట్రిబ్యూటర్లకి చూపించాను. అందరూ మెచ్చుకున్న ఒకే ఒక వ్యక్తి మ్యూజిక్ డైరెక్టర్. బీజీఎం అద్భుతంగా చేశాడు. పాటలు మంచి హిట్ అయ్యాయి.

**హీరోయిన్ పాయల్ రాధకృష్ణ గురించి?**
ఇది హైస్ట్ ఫిల్మ్. ఇది ఒక ప్రత్యేకమైన లుక్ వుండాలి. అలాగే నేటివిటీ మిస్ అవ్వకూడదు. ఈ క్యారెక్టర్‌కి పాయల్ పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యింది. చాలా చక్కగా చేసింది.

**మొన్న మీరు థియేటర్స్ పై చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి? ఆ కామెంట్స్ చేయడానికి కారణం?**
వైరల్ కావాలని ఆ కామెంట్స్ చేయలేదు. యధార్థం తెలియాలని చెప్పాను. నిజానికి నేను థియేటర్స్‌కి రమ్మని ఆడియన్స్‌ని రిక్వెస్ట్ చేశాను. థియేటర్స్ కల్చర్‌ని కంటిన్యూ చేయమని కోరారు. కానీ అది వదిలేసి ముందు చెప్పిన మాటలే హైలెట్ చేశారు.

**ఆడియన్స్ థియేటర్స్ కి రావడం తగ్గించడానికి గల కారణం ఏమిటి ?**
చాలా కారణాలు వున్నాయి. సినిమాలు జాగ్రత్తగా తీయాల్సిన పరిస్థితి వుంది. ఆడియన్స్‌ని థియేటర్స్‌కి రప్పించే సినిమాలు తీయడంపై ఎక్కువ ఫోకస్ పెట్టాలి.

**డైరెక్టర్ గా కొత్తగా చేయబోతున్న చిత్రాలు ?**
మైత్రీమూవీమేకర్స్, దిల్‌రాజుగారు, ఏకేఎంటర్టైన్మెంట్స్‌లో సినిమాలు చేయాలి.





# చౌర్య పాఠం

## చూసిన ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు

### - గ్రాటిట్యూట్ మీట్‌లో త్రినాధరావు నక్కిన

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాధరావు నక్కిన నిర్మించిన లేటెస్ట్ సమ్మర్ సూపర్ హిట్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయమయ్యారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రానికి నిఖిల్ గొల్లమారి దర్శకత్వం వహించారు. సమ్మర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా 'చౌర్య పాఠం' ఏప్రిల్ 25న థియేటర్స్ లో విడుదలై సూపర్ హిట్ రెస్పాన్స్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాటిట్యూట్ మీట్ నిర్వహించారు

**గ్రాటిట్యూట్ మీట్‌లో ప్రొడ్యూసర్ త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ..** ముందుగా బాయ్స్ కంగ్రాట్యులేషన్స్. సినిమా తీయడం ఒక ఎత్తైతే దాన్ని రిలీజ్ చేయడం నెక్స్ట్ లెవెల్. దాన్ని దాటి గ్రాటిట్యూడ్ మీట్ వరకు వచ్చాం. ఇది చిన్న సినిమా. 150 సెంటర్లో రిలీజ్ చేసాము. ఎక్కువ థియేటర్స్‌లో రిలీజ్ చేసి ఉంటే ఇంకా ఎక్కువ మంది చూసేవాళ్ళు. టాక్ స్ప్రెడ్ అవ్వడానికి ఎక్కువ టైం పట్టింది. ఇది రీచ్ అవ్వడానికి కొంచెం టైం పడుతుంది. మూడో రోజు బుకింగ్స్ ఇంకా బెటర్ గా ఉన్నాయి. రోజురోజుకి పెరుగుతున్నాయి. మా టీంతో అన్ని థియేటర్స్‌కి వెళ్లాను. నాలుగు సార్లు సినిమా చూశాను. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. మ్యూజిక్ ఫోటోగ్రఫీ పెర్ఫార్మెన్స్‌ని అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. యాక్టర్స్ కాకుండా క్యారెక్టర్స్ కనిపిస్తున్నారని ఆడియన్స్ చెబుతున్నారు. కొత్తవాళ్ళైనా సరే చాలా అద్భుతంగా చేశారని చెబుతున్నారు. రివ్యూస్ కూడా చాలా బావున్నాయి. మంచి సినిమా తీశారని ప్రశంసలు వచ్చాయి. అందరూ థియేటర్స్‌కి వచ్చి సినిమా చూడండి. సినిమా చాలా బాగుంది. కొత్త టీంని ఎంకరేజ్ చేయండి. ఈ సినిమా సక్సెస్ మీట్ చేద్దాం. మీరంతా రావాలి. మాకు ఇంత ఎంకరేజ్మెంట్ ఇచ్చిన ప్రతి ఆడియన్‌కి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. మళ్లీ కోరుతున్నాను. థియేటర్స్ కి రండి సినిమా చూడండి. మమ్మల్ని ఎంకరేజ్ చేయండి. థాంక్యూ' అన్నారు.

**హీరో ఇంద్రరామ్ మాట్లాడుతూ..** అందరికి నమస్కారం. నిన్న ఎనిమిది సినిమాలు దాదాపు 8 సినిమాలు రిలీజ్ అయ్యాయి. జెన్యూన్‌గా చెప్పాలంటే మా సినిమాని ఆడియన్స్ చాలా హానెస్ట్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. మేము ఆడియన్స్ కోసం సినిమా తీశాం. ఈరోజు సినిమా రిలీజ్ అవ్వడమే సగం సక్సెస్. మేము అన్ని అడ్డంకులు దాటుకుని సినిమాని రిలీజ్ చేశాం. సినిమా చూసిన ఆడియన్స్ జెన్యూన్‌గా సినిమా చాలా బాగుందని చెప్తున్నారు. డిఫరెంట్ ఫిలింగా చేసాము. ఈరోజుల్లో ఆడియన్స్ థియేటర్స్ రావడం కష్టంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కూడా సినిమాకి వచ్చి ప్రోత్సహిస్తున్న ఆడియన్స్‌కి థాంక్యూ. నిన్నటితో పోలిస్తే ఇవాళ ఓపెనింగ్స్ బెటర్గా ఉన్నాయి. వైజాగ్ విజయవాడ ముఖ్యంగా చిత్తూరులో చాలా మంచి రెస్పాన్స్ ఉంది. స్పెషల్‌గా స్టూడెంట్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. మీ అందరి ప్రోత్సాహానికి కృతజ్ఞతలు. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన త్రినాధరావుగారికి, కార్తీక్ గారికి, నిఖిల్‌కి అందరికీ ధన్యవాదాలు' అన్నారు

**డైరెక్టర్ నిఖిల్ మాట్లాడుతూ...** అందరికి నమస్కారం. సినిమాకు వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. సినిమా చాలా బాగుంది. ఎంటర్టైనింగ్‌గా ఉంది ఎంగేజింగ్‌గా ఉందని ఆడియన్స్ చెపుతున్నారు. కార్తీక్ ఘట్టమనేనిగారికి కృతజ్ఞతలు. నిన్న నాలుగైదు థియేటర్స్‌కి వెళ్ళాము. మేము ఎక్స్పెక్ట్ చేసిందని కంటే అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. సినిమాని చాలా పాజిటివ్‌గా రిసీవ్ చేసుకున్నారు. సినిమా థియేటర్స్‌లో సక్సెస్ఫుల్గా రన్ అవుతుంది. అందరికీ థాంక్యూ సో మచ్. చూసినవాళ్లు చూడని వారికి చెప్పండి. డెఫినెట్గా థియేటర్స్‌లో చూసి మమ్మల్ని ఎంకరేజ్ చేయండి' అన్నారు

**మ్యూజిక్ డైరెక్టర్ దేవ్ జాంద్ మాట్లాడుతూ..** అందరికి నమస్కారం. ఈ సినిమా ఎంకరేజ్ చేసిన ఆడియన్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సినిమా చూసినోళ్లు అందరూ చాలా బాగుందని చెప్తున్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన త్రినాధ్ గారికి, కార్తిక్ అందరికీ థాంక్ యూ'అన్నారు.

**యాక్టర్ క్రిష్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఈ సినిమా వండర్ఫుల్ జర్నీ. ఈ సినిమా కోసం కొత్త నటీనట్లను తీసుకున్న దర్శక నిర్మాతలకి ధన్యవాదాలు. థియేటర్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చూసి చాలా ఆనందంగా అనిపించింది. సినిమా చాలా ఎంగేజింగ్ గా ఉంది. అందరూ థియేటర్స్ లో చూసి సినిమాని ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను. థాంక్ యూ'అన్నారు.

# పది కాలాలు గుర్తుండే అచ్చమైన తెలుగు సినిమాను అందించాం

**సెన్సిబుల్ డైరెక్టర్ ఇంద్రగంటి మోహనకృష్ణ, నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ సక్సెస్ ఫుల్ కాంబోలో వచ్చిన మూడో చిత్రం 'సారంగపాణి జాతకం'. శ్రీదేవీ మూవీస్ బ్యానర్ మీద నిర్మించిన ఈ చిత్రంలో ప్రియదర్శి, రూపా కొడవయూర్ జంటగా నటించారు. ఏప్రిల్ 25న విడుదలైన ఈ సినిమాకి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ ఆదివారం (ఏప్రిల్ 27) నాడు 'ఫన్'టాస్టిక్ సక్సెస్ మీట్ నిర్వహించింది.**

## 'సారంగపాణి జాతకం' సక్సెస్ మీట్‌లో దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ




**ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ..** 'శివలెంక కృష్ణ ప్రసాద్ గారితో నేను ఇది వరకు 'సమ్మోహనం', 'జెంటిల్ మెన్' చిత్రాలు చేశాను. ఇప్పుడు 'సారంగపాణి జాతకం' చేశాం. ఈ మూడు చిత్రాలు కూడా గొప్పవే. ప్రేక్షకులు పది కాలాల పాటు గుర్తు పెట్టుకునే సినిమాలు మా కాంబినేషన్‌లో వచ్చాయి. ఓ దర్శకుడిని ఇంతగా నమ్మి, స్వేచ్ఛనిచ్చే నిర్మాతలు ఇప్పుడు కరువవుతున్నారు. మేం ఈ చిత్రాన్ని ఎంతో ప్రేమించి చేశాం. ఇప్పుడు ఆడియెన్స్ ముందుకు వచ్చింది.. మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఫ్యామిలీస్ ఇప్పుడిప్పుడే థియేటర్లకు వస్తున్నారు. ఈ సినిమాను బ్లాక్ బస్టర్ హిట్ చేయాలని కోరుకుంటున్నాను. ప్రియదర్శి ఈ సినిమాలో అద్భుతంగా నటించారు. నేను అనుకున్న దాని కంటే వెయ్యి రేట్లు ఎక్కువగా నటించారు. వైవా షార్ట్ ఫిల్మ్‌ను మా ఇంట్లో ఎప్పుడూ చూస్తూనే ఉంటాం. మంత్ ఆఫ్ మధు చూసిన తరువాత హర్షను మరింత వాడుకోవాలని అనుకున్నాను. హర్ష సత్తాను ఎంతో కొంత బయటకు తీసుకు వచ్చానని అనిపిస్తోంది. అశోక్ గారు చిన్న పాత్రే అయినా అద్భుతంగా నటించారు. నివిత కూడా చక్కగా నటించారు. రూపా అద్భుతమైన నటి. తెలుగు కళాకారిణిలో ఆమె ఓ గొప్ప నటిగా ఎదుగుతారు. వివేక్ సాగర్, మార్తాండ్ కే వెంకటేష్, విందా, ఆర్ట్ డైరెక్టర్ రవీందర్ అందరూ అద్భుతంగా పని చేశారు. రామజోగయ్య శాస్త్రి గారు నాలుగు అద్భుతమైన పాటలు రాశారు. ఈ చిత్రానికి నా సీక్రెట్ హీరో సురేష్. నా డైరెక్షన్ టీం ఎంతో అండగా నిలబడింది. అచ్చమైన తెలుగు నటులు నటించిన తెలుగు సినిమాను అందించాం. ఇది నా కెరీర్‌లో స్పెషల్ మూవీ కానుంది. ఈ చిత్రాన్ని తీసే క్రమంలో తోడ్పడిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ మూవీని ఇంతలా ఆదరిస్తున్న మీడియాకి, ఆడియెన్స్‌కి నా ధన్యవాదాలు' అని అన్నారు.

**ప్రియదర్శి మాట్లాడుతూ..** "సారంగపాణి జాతకం' సినిమాకు శనివారం నాడు సెలెబ్రిటీ షో వేశాం. ఆడియెన్స్, సెలెబ్రిటీలు అందరూ సినిమాను ఎంజాయ్ చేశారు. 'సారంగపాణి జాతకం' టీంతో పని చేయడం నా అదృష్టం. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన నా గురువు ఇంద్రగంటి మోహనకృష్ణ గారికి థాంక్స్. ఇలాంటి గొప్ప సినిమాలను గత 30 ఏళ్లు నిర్మిస్తూ ఉన్న నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ గారికి థాంక్స్. గొప్ప చిత్రాల లిస్ట్‌లో శివలెంక కృష్ణ ప్రసాద్ గారి పేరు.. ఆయన తీసిన సినిమాల పేర్లు ఉంటాయి.. అందులో ఎక్కడో చోట నా పేరు కూడా ఉంటుందని గర్వంగా ఉంది. పీజీ విందా గారు నన్ను అందంగా చూపించారు. నేను ఈ సినిమాలో బాగున్నానని మా అమ్మ కూడా కాంప్లిమెంట్ ఇచ్చారు. మార్తాండ్ కే వెంకటేష్ గారు మాకు ఎన్నో సలహాలు ఇచ్చారు. వివేక్ సాగర్ సంగీతం, రవిందర్ గారి ఆర్ట్ వర్క్ అద్భుతంగా ఉంది. కోట సురేష్ గారు ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. కాస్ట్యూమ్ డిజైనర్ రాజేష్, అశ్విన్ నన్ను చక్కగా చూపించారు. రామ జోగయ్య శాస్త్రి గారు మంచి పాటల్ని ఇచ్చారు. రూప అద్భుతంగా నటించారు. ఆమె చాలా గొప్ప నటి. ఆమె బాగుంది కాబట్టే.. నేను కూడా బాగున్నాను. వెన్నెల కిషోర్, వైవా హర్షలతో మళ్లీ కలిసి పని చేయాలని ఉంది. మా కోసం మళ్లీ సీక్వెల్ రాయండి (నవ్వుతూ). శ్రీనివాస్ అవసరాల అద్భుతమైన నటులు. ఆయన దర్శకత్వంలోనూ నటించాలని ఉంది. నరేష్ గారు, కల్పలత గారు, రూపా లక్ష్మి గారు, వడ్లమాని శ్రీనివాస్ గారు అద్భుతంగా నటించారు. మాకు అండగా నిలిచిన డైరెక్షన్ టీంకు థాంక్స్. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్. మాకు ఇంతగా సపోర్ట్ చేసిన మీడియాకు థాంక్స్. కోర్ట్ తరువాత మళ్లీ అందమైన 'సారంగపాణి జాతకం' ఓ వరంలా దొరికింది. ఇంత చిత్రంతో రావడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

**నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..** "సారంగపాణి జాతకం' సినిమాను ఆదరిస్తున్న మీడియాకి, ప్రేక్షకులకు థాంక్స్. ఈ చిత్రాన్ని ఎంతో కష్టపడి, ఇష్టపడి చేశాం. సినిమాకు మంచి టాక్ వస్తోంది. ఫుల్ ఫాల్స్ కూడా పెరుగుతున్నాయి. ఈ సినిమాను థియేటర్లో ఎంజాయ్ చేస్తేనే బాగుంటుంది. ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి సినిమాను చూస్తే వచ్చే కిక్కు వేరేలా ఉంటుంది. పెద్ద పెద్ద నిర్మాణ సంస్థలు ముందుకు వచ్చి మా సినిమాను రిలీజ్ చేశాయి. నన్ను నమ్మి ముందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ చిత్రం ముమ్ముందు మరింత పెద్ద విజయాన్ని సాధిస్తుందని నమ్మకంగా ఉంది. ఇంద్రగంటి గారితో ఇది వరకు సమ్మోహనం, జెంటిల్ మెన్ తీసి సక్సెస్ కొట్టాను. ఇప్పుడు హాట్రిక్ హిట్‌గా 'సారంపాణి జాతకం' నిలిచింది. మా సినిమా టీజర్‌ను రిలీజ్ చేసిన విజయ్ దేవరకొండకి, ట్రైలర్ రిలీజ్ చేసిన నానికి, సినిమా విడుదల తర్వాత ఫోన్ చేసి అభినందించిన సాయి ధరమ్ తేజ్, శ్రీ విష్ణులకు థాంక్స్. ప్రతీ ఒక్కరూ ఈ సమ్మర్‌లో మా సినిమాను చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

**రూపా కొడవయూర్ మాట్లాడుతూ..** "సారంగపాణి' చిత్రంలో అందరూ సీనియర్ యాక్టర్లే ఉన్నారు. ఇలాంటి వారందరితో కలిసి పని చేసే అదృష్టం నాకు వచ్చింది. ఇంద్రగంటి గారి డైరెక్షన్ అంటే నాకు చాలా ఇష్టం. నా కల నెరవేరినట్టుగా అనిపిస్తోంది. సెట్‌లో ఇంద్రగంటి గారు అందరినీ ఎంతో గౌరవంగా, ప్రేమగా చూసుకుంటారు. 'సారంగపాణి జాతకం' చిత్రానికి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. మైథిలీ పాత్రతో అందరూ కనెక్ట్ అవుతున్నారు. నాకెంతో సంతోషంగా ఉంది. విందా గారు చాలా కూలెస్ట్ కెమెరామెన్. దర్శితో నటించడం ఆనందంగా ఉంది. వెన్నెల కిషోర్ సర్, వైవా హర్ష గారి కామెడీని అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. మా సినిమాను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.




**శ్రీనివాస్ అవసరాల మాట్లాడుతూ..** 'ఇంద్రగంటి గారు మంచి రచయిత, దర్శకులు. చాలా రోజుల తరువాత అందరూ పగలబడి నవ్వుకుంటున్నారు. దర్శి ఆల్ రౌండర్ నటుడు. రూపా అద్భుతంగా నటించారు. వెన్నెల కిషోర్ స్క్రీన్ మీద కనిపిస్తే చాలు థియేటర్లో అరుపులే. హర్ష నటన అంటే నాకు చాలా ఇష్టం. విందా గారితో నేను ఎక్కువ సినిమాలు చేశాను. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన కృష్ణ ప్రసాద్ గారికి థాంక్స్. ఆయనతో నా జర్నీ మర్చిపోలేనిది' అని అన్నారు.

**వెన్నెల కిషోర్ మాట్లాడుతూ..** "సారంగపాణి జాతకం' చూసిన వారంతా ఫోన్‌లు, మెసెజ్‌లు చేస్తున్నారు. ఇంద్రగంటి గారితో పని చేయడం ఆనందంగా ఉంది. అసలు ఇంద్రగంటి గారితో పని చేస్తే చాలు.. రిజల్ట్‌తో పని అవసరం లేదు. దర్శికి మంచి జడ్జ్‌మెంట్ ఉంది. అప్పట్లో ఆమిర్ ఖాన్ గారికి ఇలాంటి జడ్జ్ మెంట్ ఉండేది. దర్శితో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. ఇంద్రగంటి గారి సినిమా అంటే కారెక్టర్ అడగకుండా చేసేయాలి.. దర్శి సినిమా అంటే డేట్స్ అడగకుండా చేసేయాలి. శివలెంక గారి సినిమా అంటే కళ్లు మూసుకుని చేసేయాలి' అని అన్నారు.

**వైవా హర్ష మాట్లాడుతూ..** "సారంగపాణి జాతకం'లో అందరూ అద్భుతంగా నటించారు. సెకండాఫ్‌లో నన్ను దించారు. ఇంద్రగంటి గారితో పని చేయడం మా అదృష్టం. ఈ చిత్రంతో నాకు వెన్నెల కిషోర్ అన్న ఎక్కువగా క్లోజ్ అయ్యారు. దర్శి, రూపా స్క్రీన్ పై చక్కగా కనిపించారు. దర్శి కంటిన్యూగా హిట్లు కొడుతూనే ఉన్నారు. కృష్ణ ప్రసాద్ గారి నుంచి ఇలాంటి ఇంకా మంచి చిత్రాలెన్నో రావాలి' అని అన్నారు.

**కెమెరామెన్ పీజీ విందా మాట్లాడుతూ..** "సారంగపాణి జాతకం' చిత్రానికి అంతా తెలుగు వాళ్లే నటించారు. నటీనటులు, సాంకేతిక బృందం ఇలా అందరూ తెలుగువాళ్లే. ఇందులో పద ప్రయోగం, హాస్య ప్రయోగం అన్నీ అద్భుతంగా ఉంటాయి. ప్రతీ సీన్, ప్రతీ డైలాగ్‌కు అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. మాటలు అద్భుతంగా కుదిరాయి. ఈ మూవీని అందరూ తప్పకుండా చూడాలి. తెలుగు వాళ్లు కచ్చితంగా చూడాల్సిన చిత్రమిది. అందరూ చూసి హాయిగా నవ్వుకోండి' అని అన్నారు.







## శర్వా38 టైటిల్

# భోగి

## రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం

చార్మింగ్ స్టార్ శర్వా, బ్లాక్ బస్టర్ మేకర్ సంపత్ నంది ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ చశర్వా38 కోసం ఫస్ట్ టైమ్ కలిసి వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. 1960 బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఈ సినిమా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రం టైటిల్ ఫస్ట్ స్పార్క్ అనే పవర్ ఫుల్ కాన్సెప్ట్ వీడియో ద్వారా రివిల్ చేశారు.

దర్శకుడు సంపత్ నంది విధి, పోరాటం, మార్పు అనే కథను నరేట్ చేస్తుండగా ఈ వీడియో సినిమా ఎసెన్స్ చూపిస్తుంది. శర్వా ఆ కథను ఆసక్తిగా వింటూ, ధైర్యం, యుద్ధాలతో నిండిన ఒక ప్రపంచాన్ని ఊహించుకుంటాడు. కీలక ఘట్టంగా ఒక ఖడ్గం ప్రయాణం మొదలవుతుంది. అలా 'భోగి' టైటిల్ రివిల్ అవుతుంది. ఈ టైటిల్ కొత్త శక్తి, తిరుగుబాటును ప్రజెంట్ చేస్తోంది. వీడియోలో ప్రజెంట్ చేసినట్లుగా శర్వా నెవర్ బిఫోర్ పాత్రలోకి అడుగుపెడుతున్నారు.

ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో నిర్మించిన భారీ సెట్‌లో గ్రాండ్ స్కేల్ లో ప్రారంభమైయింది. వీటిలో కొన్ని భాగాలను కాన్సెప్ట్ వీడియోలో ప్రజెంట్ చేశారు. ఈ విజన్ ని జీవం పోయడానికి ప్రొడక్షన్ టీం ఆరు నెలలు డెడికేషన్ తో వర్క్ చేసి, దాదాపు 20 ఎకరాల భూమిని బ్రెత్ టేకింగ్ బ్యాక్ డ్రాప్ గా మార్చింది. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. భోగి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.



ఉలగనాయకన్

## కమల్ హాసన్ లాంచ్ చేసిన

# లెవెన్

## గ్రిప్పింగ్ ట్రైలర్

నవీన్‌చంద్ర హీరోగా నటించిన బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్. సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. AR ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్‌ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.

ఉలగనాయకన్ కమల్‌హాసన్ ఈ రోజు ఈ సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఒక మ్యాసీవ్ ఫైర్ యాక్సిడెంట్ తో మొదలైన ట్రైలర్ అవుట్ అండ్ అవుట్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. 'లాస్ట్ ఇయర్ వైజాగ్‌లో వరుసగా ఎనిమిది హత్యలు జరిగాయి. సీరియల్ కిల్లింగ్స్' అనే ఇంటెన్స్ డైలాగ్‌తో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నవీన్‌చంద్ర ఆ కేసుని పరిశోధించిన తీరు నెవర్ బిఫోర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. 'సైకో కిల్లర్ విత్ అన్ బిలివబుల్ ఐక్యూ'అనే డైలాగ్ సైకో కిల్లర్ క్యారెక్టర్ చుట్టూ సస్పెన్‌ని మరింతగా పెంచింది. నవీన్ చంద్ర ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్, సీరియల్ కిల్లింగ్ బ్యాగ్ డ్రాప్, డైరెక్టర్ లోకేశ్ అజ్ల్స్ గ్రిప్పింగ్ టేకింగ్ ట్రైలర్‌ని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్ళాయి. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది. అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు ట్రైలర్ లో కీలక పాత్రలలో ఆకట్టుకున్నారు. డి.ఇమ్మాన్ బీజీఎం, కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీ టాప్ క్లాస్‌లో వున్నాయి. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి. ఎడిటింగ్ రేసీగా వుంది.

రుచిర ఎంటర్టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. ట్రైలర్ ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ పై అంచనాలని మరింతగా పెంచింది. మే 16న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## బెల్లంకొండ సాయి శ్రీనివాస్

# కిష్కింధపురి

## టెర్రిఫిక్ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్



యాక్షన్ హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'కిష్కింధపురి'. రీసెంట్ గా విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్ సంచలనం సృష్టించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై డైనమిక్, ప్యాషినేట్ సాహు గారపాటి నిర్మిస్తున్నారు, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న కిష్కింధపురి ఒక యూనిక్ ప్రపంచంలో సెట్ చేయబడింది, అద్భుతమైన హర్రర్-మిస్టరీ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది. ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్ ఇప్పుడు విడుదలైంది. బెల్లంకొండ శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఒక హాంటెడ్ హౌస్‌లోకి వెళ్ళడంతో కథ మొదలౌతోంది. "కొన్ని తలుపులు తెరవడానికి వీలు లేదు" అని టీజర్ సూచిస్తుంది. బెల్లంకొండ శ్రీనివాస్ "అహం మృత్యువు"అనే డైలాగ్‌ని ఇంటెన్స్‌గా చెప్పే టెర్రిఫిక్ మూమెంట్‌లో ట్రైలర్ ముగుస్తుంది. ఫస్ట్ గ్లింప్స్ స్పైన్ చిల్లింగ్ ప్రివ్యూను అందిస్తుంది. ఈ మాన్సూన్‌లో ఈ చిత్రం థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ ప్రకటించారు. బెల్లంకొండ శ్రీనివాస్ "అహం మృత్యువు" అని ప్రకటించే ఒక అద్భుతమైన మూమెంట్‌లో పవర్ ఫుల్ ఇంపాక్ట్ చూపించారు. ఇది వెన్నులో వణుకుపుట్టించి.

ఈ గ్లింప్స్ టెక్నికల్‌గా విజువల్ వండర్‌గా ఉంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి గ్రిప్పింగ్ కథనం, చిన్మయ్ సలాస్కర్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, సామ్ CS హంటింగ్ స్కోర్‌తో అదిరిపోయింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మాణ విలువలు గ్రాండ్‌గా ఉన్నాయి, అతీంద్రియ అంశాల డెప్త్‌ని ప్రజెంట్ చేసే VFX వర్క్ టాప్ క్యాలిటీతో ఆకట్టుకుంది. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైన్‌ను మనీషా ఎ దత్ నిర్వహిస్తున్నారు, డి. శివ కామేష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. నిరంజన్ దేవరమానే ఎడిటర్. ఈ ప్రాజెక్ట్ క్రియేటివ్ హెడ్ జి.కనిష్క, సహ రచయిత దరాహాస్ పాలకొల్లు, స్క్రిప్ట్ అసోసియేట్ కె బాల గణేష్.


ENTERTAINMENT
RUCHIRA Entertainments
saregama
MAY
16
WORLDWIDE
RELEASE
STARRING
NAVEEN CHANDRA
TRAILER
OUT NOW
PRODUCED BY
AJMAL KHAN
REYAA HARI
WRITTEN & DIRECTED BY
LOKKESH AJLS
MUSIC BY
D IMMAN
CREATIVE PRODUCER
PRABU SOLOMON
redchillies.color



## సమంత నిర్మాణంలో మే 9న
# శుభం ట్రైలర్

ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నటి-నిర్మాత సమంత నిర్మించిన తొలి చిత్రం 'శుభం'. ఈ చిత్రానికి ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీని మే 9న విడుదల చేయబోతోన్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ ఇలా అన్నీ కూడా ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. ఇక సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న తరుణంలో ఆదివారం (ఏప్రిల్ 27) నాడు శుభం చిత్రం నుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. శుభం ట్రైలర్‌ను గమనిస్తే.. ఊర్లోని మహిళలంతా కూడా సీరియల్‌ను చూస్తూ వింతగా ప్రవర్తిస్తుంటారు. దెయ్యం పట్టినట్టుగా మహిళలు ప్రవర్తిస్తుంటే.. వారి నుంచి తప్పించుకునేందుకు ఊర్లో పురుషులంతా కూడా అష్టకష్టాలు పడుతుంటారు. అలాంటి తరుణంలో మాతాజీగా సమంత స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చి ట్రైలర్ మీద మరింత ఇంట్రెస్ట్ కలిగించేలా చేశారు.

శుభం ట్రైలర్‌ను చూస్తే ఈ చిత్రంలో హాస్యం, హర్రర్, ఉత్కంఠ, ఎమోషన్స్ ఇలా అన్ని రకాల అంశాల్ని జోడించినట్టుగా కనిపిస్తోంది. శుభం మే 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. వివేక్ సాగర్ బీజీఎం స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం ప్రధాన ఆకర్షణ కానుందని తెలుస్తోంది.



## నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన
# కింగ్-జాకీ-క్వీన్ టీజర్

**సుధాకర్ చెరుకూరి నేతృత్వంలోని ప్రతిష్టాత్మక SLV సినిమాస్, అనేక బ్లాక్ బస్టర్లు , సంచలనాత్మక చిత్రాలను అందించింది. ఈ నిర్మాణ సంస్థ ప్రస్తుతం 1990ల నేపథ్యంలో సాగే ఒక పీరియాడిక్ క్రైమ్ డ్రామా నిర్మిస్తోంది. "#KJQ- కింగ్ జాకీ క్వీన్" అనే టైటిల్ తో రూపొందిన ఈ చిత్రంలో బ్లాక్ బస్టర్ దసరా చిత్రంలో తన అద్భుతమైన నటనతో గుర్తింపు పొందిన దీక్షిత్ శెట్టితో పాటు శశి ఓదెల, యుక్తి తరేజ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కె.కె. దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ గ్లింప్స్ తో సంచలనాన్ని సృష్టించింది.**

నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన టీజర్.. 'రాజు' పాత్రను పోషించిన దీక్షిత్ శెట్టి చెప్పిన డైలాగ్‌తో ప్రారంభమవుతుంది: "నగరం, తుపాకీ రెండూ ఒకటే – అవి వాటిని పట్టుకున్న వ్యక్తి మాట వింటాయి." శశి ఓదెల 'జాకీ' పాత్రలో పరిచయం కాగా తనది గొప్పతనాన్ని సాధించడానికి పెద్ద రిస్కులు తీసుకోవడంలో నమ్మకం ఉన్న పాత్ర. యుక్తి తరేజా 'రాణి'పాత్రలో కనిపించింది టీజర్"కత్తితో జీవించేవాడు కత్తితో చనిపోతాడు – మత్తయి 26:52." అనే బైబిల్ నోట్ తో ముగుస్తుంది. టీజర్ కేవలం పాత్ర పరిచయం కాకుండా, సినిమాటోన్ ప్రిమైజ్‌ని సెట్ చేస్తుంది. ఆకట్టుకునే విజువల్స్, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌లు, ఎక్సయిటింగ్ రైటింగ్‌తో మంచి బజ్‌ని క్రియేట్ చేసింది.

దీక్షిత్‌శెట్టి ఫెరోషియస్ పెర్ఫార్మెన్స్, శశి ఓదె, యుక్తి తరేజా వారి స్క్రీన్ ప్రెజెన్స్‌తో శాశ్వత ముద్ర వేశారు. నగేష్ బానెల్ ఆకట్టుకునే సినిమాటోగ్రఫీ, పూర్ణచంద్ర తేజస్వి ఇంటెన్స్ మ్యూజిక్ ఈ చిత్రానికి మరోస్థాయికి తీసుకెల్తాయి. శ్రావణ్ కటికనేని ఎడిటర్, శ్రీకాంత్ రామిశెట్టి ప్రొడక్షన్ డిజైనర్. ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

**టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో దీక్షిత్‌శెట్టి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. దసరా తర్వాత మిమ్మల్ని కలవడం ఆనందంగా వుంది. రెండేళ్ల తర్వాత అదే ప్రొడక్షన్ హౌస్ లో సినిమా చేయడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమాలో నాకు ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ గారికి థాంక్యూ. ఈ సినిమా కోసం టీమంతా చాలా ఎఫర్ట్ పెట్టాం. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తెలుగు ఆడియన్స్ నాలో ఉన్న టాలెంట్‌ని అప్రిషియేట్ చేసి నన్ను ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. మా టీజర్‌ని లాంచ్ చేసిన నానిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది' అన్నారు.

**హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ..** అందరికి నమస్కారం ఈ సినిమాలో ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. నిర్మాత సుధాకర్ గారికి థాంక్యూ వారి నిర్మాణంలో మరెన్నో సినిమాలు చేయాలని ఉంది. యాక్టర్స్ దీక్షిత్ శశి చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యారు. ఈ సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాను'అన్నారు. **హీరో శశి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. టీజర్ ని లాంచ్ చేసిన నానిగారికి థాంక్యూ. ఈ సినిమా చాలా ఎక్సైటింగ్‌గా ఉంటుంది. ఇంత మంచి క్యారెక్టర్ రాసి కొత్త వాడినైనా నేను చేయగలరని నమ్మిన డైరెక్టర్ గారికి నిర్మాత గారికి థాంక్యూ. అందరం 100% ఎఫర్ట్ పెట్టి ఈ సినిమా చేసాం. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుందని నమ్ముతున్నాను. **డైరెక్టర్ కేకే మాట్లాడుతూ..** థాంక్యూ ఎవ్రీబడీ. ఈ సినిమా గురించి చెప్పడం కంటే మీరు చూస్తే బాగుంటుందని నా ఫీలింగ్. మీరందరూ సినిమా చూసిన తర్వాత నేను మాట్లాడుతాను. ఈవెంట్‌కి వచ్చిన అందరికీ థాంక్యు సో మచ్' అన్నారు.



## ఆహా ఓటీటీ సూపర్ హిట్ వెబ్ సిరీస్
# త్రీ రోజెస్
## సీజన్ 2 నుంచి యాక్ట్రెస్ కుషిత కల్లపు గ్లింప్స్ రిలీజ్

ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్‌కు ఇప్పుడు సీజన్2 రాబో తోంది. ఈ సిరీస్‌ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి యాక్ట్రెస్ కుషిత కల్లపు గ్లింప్స్ రిలీజ్ చేశారు. కుషిత కల్లపు క్యారెక్టర్ బోల్డ్, ఫియర్స్, గ్లామరస్‌గా ఉండి ఆకట్టుకుంటోంది. త్రీ రోజెస్ సీజన్2కు ఆమె క్యారెక్టర్ వన్ ఆఫ్ ది అట్రాక్షన్ కాబోతోంది. తెలుగు అమ్మాయిలను ఎంకరేజ్ చేస్తున్న ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్ ఈ సిరీస్‌లో కుషితకు కీలకమైన క్యారెక్టర్ ఇచ్చారు. కుషితకు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. త్రీ రోజెస్ సీజన్ 2లో ఆమె క్యారెక్టర్ వైవిధ్యంగా ఉంటూ, యూత్‌ను బాగా ఆకట్టుకునేలా వైరల్ కంటెంట్‌తో ఉండనుంది. ఇప్పటికే త్రీ రోజెస్ సీజన్2 నుంచి రిలీజ్ చేసిన హీరోయిన్ ఈషా రెబ్బా గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే త్రీ రోజెస్ సీజన్ 2 ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.



## #SVC60
# దేత్తడి
## మాస్ అప్పీలింగ్ ఫస్ట్ లుక్ రిలీజ్

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ తమ ప్రైడ్ ప్రాజెక్ట్ **#SVC60**ను ఇటీవల ప్రకటించారు. "రౌడీబాయ్స్", "లవ్ మీ" సినిమాలతో అలరించిన యంగ్‌స్టార్ ఆశిష్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రంతో నూతన దర్శకుడైన ఆదిత్యరావు గంగసాని తన క్రియేటివ్ విజన్‌ను తెరపైకి తీసుకురానున్నారు. ఈ చిత్రం హైదరాబాద్ వీధుల్లో చోటుచేసుకునే కల్చర్‌తో నిండిన, భావోద్వేగంతో కూడిన అనుభూతిని ప్రేక్షకులకు అందించనుంది. ఆశిష్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేసింది. మాస్‌కు నచ్చే స్టైల్లో "దేత్తడి" అనే టైటిల్ పెట్టారు. ఇది హై ఎనర్జీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ప్రామిస్ చేస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ఆశిష్ హైదరాబాద్ వీధుల్లో కనిపించే డప్పు వాద్యకారుడి గెటప్‌లో ఉత్సాహంగా కనిపిస్తు న్నారు. భుజాలపై డప్పు తగిలించుకుని రెండు స్టిక్స్‌తో బలంగా మోగిస్తుండగా, మూడో స్టిక్‌ను పళ్ల మధ్యలో పట్టుకుని, అతని ముఖం మొత్తం జోష్‌తో నిండిపోయి ఉంది. అతని దుస్తులు కూడా అతని క్యారెక్టర్‌ను ప్రజెంట్ చేస్తూ మాస్ ఫీల్‌ను ఇస్తున్నాయి.

బ్యాక్‌డ్రాప్‌లో డప్పులు మోగుతున్న గుంపు చుట్టూ జనం ఉత్సాహంగా డాన్స్ చేస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. ఇది సినిమాకు ఎంత ఎనర్జీగా ఉంటుందో సూచిస్తోంది. ఈ సినిమాలో మాస్ మేకోవర్‌లో కనిపించనున్న ఆశిష్, హైదరాబాదీ స్లాంగ్‌లో డైలాగులు చెప్పడం సినిమాకు మరో హైలైట్ కానుంది.

ఈ సినిమాకు సంగీతం మరో ప్రధాన బలంగా నిలవనుంది. దర్శకుడు స్వయంగా మ్యూజికల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవాడు కావడంతో సినిమాలో సౌండింగ్ ఇన్నోవేటివ్ గా ఉండబోతుంది. ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది.

ఈ చిత్రం త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది


Tralala
MOVING PICTURES
TRAILER
OUT NOW
శుభం
SUBHAM
KANAKAVALLI TALKIES

# ఘనంగా సూర్య రెట్రో ప్రీ రిలీజ్ వేడుక

**కోలీవుడ్ స్టార్ సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రెట్రో'. పూజా హెగ్డే కథానాయిక. సూర్య, జ్యోతిక నేతృత్వంలోని 2%ఈ% ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రూపుదిద్దుకున్న ఈ చిత్రం, మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. తెలుగునాట ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండటం విశేషం. శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని జేఆర్సీ కన్వెన్షన్ లో 'రెట్రో' ప్రీ రిలీజ్ వేడుక ఘనంగా జరిగింది. ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.**



**ముఖ్య అతిథి, ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ..** "అందరికీ నమస్కారం. మీరందరూ బాగున్నారని అనుకుంటున్నాను. మీరందరూ బాగుండాలని కోరుకుంటున్నాను. సినిమా గురించి మాట్లాడేముందు.. ముందుగా పహల్గాం బాధితులకు నివాళులు. సూర్య అన్న మూవీ ప్రమోషన్ కోసం నేను ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. నేను గజిని సినిమా చూసి సూర్య అన్నతో ప్రేమలో పడిపోయాను. ఎవర్రా ఈయన, ఇంత బాగా నటిస్తున్నాడు అనుకొని.. సూర్య అన్న నటించిన మిగతా సినిమాలన్నీ చూశాను. సూర్య సన్నాఫ్ కృష్ణన్ నా మనసుకి బాగా నచ్చిన సినిమా. చంచల సాంగ్ చూసి భావోద్వేగానికి గురయ్యాను. ఆ పాట నాకెప్పటికీ ఓ మంచి జ్ఞాపకం. సూర్య అన్నను తెరమీద చూసి.. అసలు ఈ మనిషి బాడీ ఏంటి, యాక్టింగ్ ఏంటి, డ్యాన్స్ ఏంటి? ఒక్కసారైనా జీవితంలో కలవాలి అనుకున్నాను. అలాంటిది ఇప్పుడు ఆయనతో వేదిక పంచుకోవడం ఎప్పటికీ మరిచిపోలేను. నటుడిగా సూర్య అన్న అంటే నాకెంతో ఇష్టం. ఆయన సినిమాల ఎంపిక మిగతా నటుల్లో స్ఫూర్తి నింపేలా ఉంటుంది. విభిన్న జానర్స్ లో సినిమాలు చేస్తుంటారు. రెట్రోతో సూర్య అన్న మరో ఘన విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నాను. అగరం ఫౌండేషన్ ద్వారా సూర్య అన్న ఎందరో విద్యార్థులకు అండగా నిలబడుతున్నారు. ఆయన స్ఫూర్తితో నేను కూడా విద్యార్థులకు సాయం చేయాలి అనుకుంటున్నాను. మే 1న విడుదలవుతున్న రెట్రో సినిమాని అందరూ చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను." అన్నారు.

**చిత్ర కథానాయకుడు సూర్య మాట్లాడుతూ..** "ముందుగా పహల్గాం బాధితులకు నివాళులు. రెట్రో వేడుకకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మీరు నాపై కురిపిస్తున్న ప్రేమ ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. కార్తీక్ సుబ్బరాజ్ గారి సినిమాలు ప్రత్యేకంగా ఉంటాయి. మేకింగ్ కొత్తగా ఉంటుంది. ఆయనతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. రెట్రో ట్రైలర్ మీ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను. సంతోష్ నారాయణన్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. అలాగే తెలుగులో శ్యామ్ గారు బ్యూటిఫుల్ లిరిక్స్ రాశారు. ప్రకాష్ రాజ్ గారు, జోజు జార్జ్ గారు, జయరామ్ గారు, నాజర్ గారు లాంటి సీనియర్ నటులతో స్క్రీన్ షేర్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. పూజ హెగ్డే నాకంటే ఎక్కువగా సినిమాని ప్రమోట్ చేస్తోంది. మీరు ట్రైలర్ లో చూసినట్టుగానే.. లవ్, కామెడీ, యాక్షన్, ఇంటెన్సిటీ అన్నీ సినిమాలో ఉంటాయి. మే 1న విడుదలవుతున్న రెట్రో మీ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. నాగవంశీ గారిది లక్కీ హ్యాండ్ అంటుంటారు. ఆయనతో చేతులు కలపడం సంతోషంగా ఉంది. నా తదుపరి చిత్రాన్ని నాగవంశీ గారి నిర్మాణంలో, వెంకీ అట్లూరి దర్శకత్వంలో చేస్తున్నాను. ఈ సందర్భంగా ఈ విషయాన్ని పంచుకోవడం ఆనందంగా ఉంది. మే 1న విడుదలవుతున్న నాని 'హిట్-3' కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. విజయ్ నా సోదరుడు లాంటివాడు. విజయ్ జర్నీ చూస్తే నాకు గర్వంగా అనిపిస్తుంది. 'కింగ్ డమ్' సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. విజయ్ అగరం ఫౌండేషన్ గురించి మాట్లాడాడు. అయితే చిరంజీవి గారి బ్లడ్ బ్యాంక్ నా సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి అని చెప్పవచ్చు. మా అగరం ఫౌండేషన్ కి ఎందరో తెలుగువారు అండగా ఉన్నారు. నాకు ఇన్నేళ్ళుగా సపోర్ట్ గా నిలుస్తూ వస్తున్న నా అభిమాన సోదరులకు, సోదరీమణులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు." అన్నారు.

**అతిథి, ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ..** "ఇక్కడ చాలామంది సూర్య గారి అభిమానులున్నారు. వారిలో నేను కూడా ఉన్నాను. నా కాలేజ్ లైఫ్ లో సూర్య గారి సినిమా ఒక పాఠం లాంటిది. గజినీ సినిమా చూసి.. ఒక సినిమా ఇలా కూడా ఉంటుందా? ఒక నటుడు ఇంత కష్టపడతారా? అనుకున్నాను. నేను సినీ పరిశ్రమలోకి రావాలి అనుకుంటున్నప్పుడు చూసిన సినిమా అది. నాకెప్పుడూ ప్రత్యేకమైనదే. ఇక 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' అయితే.. అది సినిమా కాదు, అదొక టెక్స్ట్ బుక్. ప్రేమలో ఎలా పడాలో నేర్పింది, విఫలమైతే దాని నుంచి ఎలా బయటపడాలో నేర్పింది, క్రమశిక్షణ కూడా నేర్పింది. సూర్య గారు ఎన్నో గొప్ప సినిమాలు చేశారు. ఆయన ప్రతి సినిమా నుంచి ఏదోకటి నేర్చుకున్నాము. ఇప్పుడు రెట్రోతో వస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజ్ గారి మేకింగ్ కొత్తగా ఉంటుంది. ఇలాంటి ట్రైలర్ కట్ నేనెప్పుడూ చూడలేదు. సినిమా కూడా ఇదే స్థాయిలో ఉంటుందని భావిస్తున్నాను. సూర్య గారు, విజయ్ గారు బ్రదర్స్ లా ఉన్నారు. ఇద్దరూ మల్టీస్టారర్ చేస్తే బాగుంటుంది అనిపిస్తుంది. మే 1న విడుదలవుతున్న రెట్రో పెద్ద బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటూ, టీం అందరికీ ఆల్ ది బెస్ట్." అన్నారు.

**ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ..** "తెలుగులో రెట్రో సినిమాని విడుదల చేసే అవకాశమిచ్చిన సూర్య గారికి ధన్యవాదాలు. మిమ్మల్ని ఈ తరహా సినిమాలో చూడాలని తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంతో మీరు ఘన విజయాన్ని అందుకుంటారని ఆశిస్తున్నాను. ఈ వేడుకకు విచ్చేసిన విజయ్ దేవరకొండ గారికి, సోదరుడు వెంకీ అట్లూరికి థాంక్స్." అన్నారు.

**చిత్ర సహ నిర్మాత కార్తికేయన్ సంతానం మాట్లాడుతూ..** "2%ఈ% ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ తో కలిసి ఈ సినిమా నిర్మాణంలో భాగం కావడం సంతోషంగా ఉంది. మా టీం అందరికీ ఈ సినిమా ప్రత్యేకమైనది. అందరం ఎంతో కష్టపడి పనిచేశాము. సూర్య గారు చాలా మంచి మనిషి. ఆయన నుంచి ఎన్నో గొప్ప విషయాలు నేర్చుకున్నాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విజయ్ దేవరకొండ గారికి, వెంకీ అట్లూరి గారికి ధన్యవాదాలు. ఈ సినిమాని తెలుగులో విడుదల చేస్తున్న సితార ఎంటర్టైన్మెంట్స్ నాగవంశీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు." అన్నారు.

**గీత రచయిత కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ..** "సూర్య గారికి తెలుగులో ఎందరో అభిమానులు ఉన్నారు. ఈ సినిమాలో ఉన్న ఆరు పాటలూ నేను రాయడం జరిగింది. కార్తీక్ సుబ్బరాజ్ గారితో నాకిది రెండో సినిమా. తమిళ నుంచి అనువాదం లాగా కాకుండా, పక్కా తెలుగు లాగా రాశారని ఎందరో సూర్య గారి అభిమానులు నాకు మెసేజ్ లు చేయడం సంతోషం కలిగించింది." అన్నారు.

**నటుడు కరుణాకరన్ మాట్లాడుతూ..** "నేను ఎంతగానో అభిమానించే సూర్య గారి సినిమాలో నటించడం అనేది నా కల నిజమైనట్టుగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ గారికి కృతజ్ఞతలు." అన్నారు.


## డిఫరెంట్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీ కిల్లర్ గ్లింప్స్ రిలీజ్


"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా నటిస్తుండగా...విశాల్‌రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏయు అండ్‌ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్‌లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది.

"కిల్లర్" మూవీ గ్లింప్స్ తెలుగుతో పాటు కన్నడ భాషల్లో రిలీజ్ చేశారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో..ఇలాంటి ఎలిమెంట్స్‌తో గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. "కిల్లర్" మూవీ గ్లింప్స్ ఎలా ఉందో చూస్తే - ప్రాచీన వైమానిక శాస్త్రంలో ఆశ్చర్యపరిచే మానవ మేథస్సు రహస్యాలు వెల్లడించారు. ఆత్మ కలిగిన యంత్రాలు చూస్తారంటూ వైమానిక శాస్త్రంలో చెప్పిందే నిజం కాబోతోందా అంటూ ఈ గ్లింప్స్ ప్రారంభమైంది. డి బౌండ్ అనే డిజార్డర్ తో బాధపడుతున్న హీరోయిన్ రాయ్, పూర్తిగా కోలుకుంటే పునర్జన్మ ఎత్తినట్లే అని, అప్పుడు ఆమెకు ఎదురు నిలవడం ఎవరి వల్లా కాదని గ్లింప్స్‌లో చూపించారు. సూపర్ షీ క్యారెక్టర్‌లో జ్యోతిరాయ్ చేసిన స్టన్నింగ్ యాక్షన్, సెటిల్డ్ పర్ ఫార్మెన్స్ హైలైట్ గా నిలుస్తోంది. లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో ఈ సినిమా రూపొందించినట్లు గ్లింప్స్‌తో తెలుస్తోంది. మొదలెడదామా అంటూ గ్లింప్స్ చివరలో హీరో, డైరెక్టర్ పూర్వాజ్ పవర్‌ఫుల్ డైలాగ్‌తో ఆకట్టుకున్నారు. హై క్వాలిటీ మేకింగ్, వీఎఫ్ఎక్స్ గ్లింప్స్‌కు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం చిత్రీకరణ తుదిదశకు చేరుకుంటున్న "కిల్లర్" సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.

**నటీనటులు** - జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్, తదితరులు




SMT.ANITHA PRESENTS
SRI VENKATESWARA CREATIONS
DIL RAJU PRODUCTION
RUTHAM STORY LAB
HAPPY BIRTHDAY
ASHISH
Del Thadi
GAAND PHATI THO PHATI MAGAR NAWABI NA GHATI
PRODUCERS
RAJU & SHIRISH
WRITTEN & DIRECTED BY
ADITYA RAO GANGASANI
CREATIVE PRODUCER
RUTHAM SAMAR




**RNI No.APTEL / 2001/4894,** Chitranjali Telugu Film Weekly, Edited - Printed & Published by Aedula Jayapraksh, # 3, Filmnagar Co-operative Housing Society Complex, Film Nagar, **Hyd-500096.**